



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 274 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 10 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 274 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 10 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ఏపీలో పలు జిల్లాల్లో భానుడి భగభగలు

- ఏపీలో నేడు కూడా ఎండలు మండిపోతాయట!
- నేడు 15 జిల్లాల్లో 41-42.5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదుకు అవకాశం
- బుధవారం కూడా రాష్ట్రంలో 40-41 డిగ్రీల వరకు ఎండల తీవ్రత
- నాలుగుచోట్ల 40.9 డిగ్రీలుగా నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రత
- అల్లూరి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురిసే సూచన



వివరాలు 2లో..

## మలేసియాలో ఘోర ప్రమాదం.. బస్సు, వ్యాన్ ఢీ, 15 మంది దుర్మరణం

- అదుపుతప్పిన బస్సు వ్యాన్‌ను ఢీకొట్టడంతో దుర్ఘటన
- ప్రమాదంలో మరో 33 మందికి గాయాలు, ఏడుగురి పరిస్థితి విషమం
- మృతుల్లో 14 మంది యూనివర్సిటీ విద్యార్థులే

పెన్ పవర్ డెస్క్:ఉత్తర మలేసియాలో తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. యూనివర్సిటీ విద్యార్థులతో క్యాంపస్‌కు వెళ్తున్న బస్సు అదుపుతప్పి ఒక మినీవ్యాన్‌ను ఢీకొట్టింది.

వివరాలు 2లో..



## ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను

- నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్న నారా లోకేశ్
- ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతామని వ్యాఖ్యలు
- పార్వతీపురం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం. కోటిమంది సభ్యులున్న కుటుంబం... కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు... నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన

వివరాలు 2లో..

## 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం కక్షసాధింపులకు పరాకాష్ఠ

- సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
- తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్
- ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణలు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని విమర్శ
- ఐదేళ్లలో ఒక ఏడాది గడిచిపోయిందని వెల్లడి
- మరో నాలుగేళ్ల తర్వాత అన్నింటికి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరె స్టుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందిం చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం

వివరాలు 2లో..

# ఒక్కొక్క కార్యాలయానికి రూ.10 లక్షలు ఇస్తాం

- స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలుకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- 26 జిల్లా, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటు
- ప్రతి యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- నియోజకవర్గ యూనిట్‌కు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా 9 మంది సభ్యులతో బృందం
- వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని సీఎం ధీమా
- ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం



పెన్ పవర్ డెస్క్:స్వర్ణాంధ్ర-2047' లక్ష్య సాధన దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ముందడుగు వేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గ కేంద్రాల్లో 'విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్' కార్యాలయాలను సోమవారం సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ యూనిట్లు స్వర్ణాంధ్ర విజన్ అమలుకు పటిష్టమైన పునాది వేస్తాయని, శాసనసభ్యులకు ప్రభుత్వపరంగా ప్రత్యేక కార్యాలయాల లోటును తీరుస్తాయని సీఎం పేర్కొన్నారు.

**యూనిట్ల నిర్మాణం - నిధులు**

ప్రతి నియోజకవర్గ విజన్ యాక్షన్ యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఎమ్మెల్యే అధ్యక్షతన, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులుగా ఈ యూనిట్లు పనిచేస్తాయి. జిల్లా నోడల్ ఆఫీసర్, ఒక విద్యావేత్త, ఒక యువ ప్రొఫెషనల్, గ్రామ/వార్డు సచివాలయాలకు చెందిన ఐదుగురు విజన్ స్టాఫ్ కలిపి మొత్తం తొమ్మిది మంది సభ్యులుంటారు. నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజలను భాగస్వాములను చేయాలని ప్రజాప్రతినిధులకు సీఎం పిలుపునిచ్చారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యాలు - జాతీయ దృక్పథం**

ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, రెండేళ్లలో మూడో స్థానానికి చేరుకుంటుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్-2047'కు అనుబంధంగా 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను రూపొందించామని తెలిపారు. పేదరిక నిర్మూలన, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నీటి భద్రత వంటి పది సూత్రాలతో కార్యాచరణ

వివరాలు 2లో..

## ప్రజల భద్రత కన్నా సెలూన్ షాప్ ఓపెనింగ్ ముఖ్యమా?

- అనంతపురం యువతి హత్యపై మాజీ మంత్రి రోజా స్పందన
- ప్రభుత్వ పెద్దలపై తీవ్ర విమర్శలు
- రాష్ట్రంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని వెల్లడి




పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వ పెద్దలపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఓ ఆడబిడ్డకు అన్యాయం జరిగినా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆమె ఆరోపించారు. అనంతపురంలో ఓ యువతిని అత్యంత కిరాతకంగా పెట్రోల్ పోసి నిప్పంటించి చంపేశారని, మృతదేహాన్ని మణిపాల్ స్కూల్ వెనుక పడేశారని రోజా వెల్లడించారు. మంగళవారం నుంచి యువతి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసుల నిర్లక్ష్యం

వివరాలు 2లో..

## సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్
- పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం
- సింధు నదీ వ్యవస్థ నుంచి నీటి విడుదలలో 13.3 శాతం కోత
- పాక్ పంజాబ్‌లో ఖరీఫ్ పంటలపై ప్రభావం
- ఒప్పందం పునఃపరిశీలించాలని కోరుతూ భారత్‌కు పాక్ నాలుగుసార్లు లేఖలు
- వర్షాకాలంలో వరద సమాచారం అందక పాక్‌కు ముంపు ముప్పు పెరిగే అవకాశం

వివరాలు 2లో..



## మిల్లెట్స్ హబ్‌గా హైదరాబాద్: గ్లోబల్ సెంటర్‌కు కేంద్ర మంత్రి శంకుస్థాపన

- హైదరాబాద్‌లో గ్లోబల్ మిల్లెట్స్ సెంటర్‌కు కేంద్ర మంత్రి శంకుస్థాపన
- సిరిధాన్యాల పరిశోధన, అభివృద్ధి, ప్రాచుర్యమే ప్రధాన లక్ష్యం
- కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి, రాష్ట్ర మంత్రి తుమ్మల హాజరు
- తెలంగాణలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని తుమ్మల విజ్ఞప్తి
- ఆయిల్ పామ్ మద్దతు ధర పెంపు, హార్టికల్చర్ వర్సిటీకి నిధులు కోరిన మంత్రి

వివరాలు 2లో..



## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు



- అమరావతి మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
- హైదరాబాద్‌లోని నివాసంలో అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు
- సాక్షి టీవీ చర్చలో వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఫిర్యాదులు
- కొమ్మినేని, కృష్ణం రాజు, సాక్షి యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఐటీ చట్టాల కింద కేసులు
- మరో జర్నలిస్ట్ కృష్ణం రాజు పరారీ, ఆయన కోసం ప్రత్యేక బృందాల గాలింపు

వివరాలు 2లో..

## కొమ్మినేని అరెస్ట్ పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర

- జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అరెస్టును ఖండించిన సజ్జల రామకృష్ణారెడ్డి
- ఇదంతా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజ్డ్ కుట్ర అని తీవ్ర ఆరోపణ
- టీవీ చర్చలో ఓ విశ్లేషకుడి వ్యాఖ్యతో వివాదం మొదలైందని వెల్లడి
- సాక్షి మీడియా, వైసీపీ క్షమాపణ చెప్పినా టీడీపీ వదల్లేదని వ్యాఖ్య
- లోకేశ్ ట్వీట్ తర్వాతే కుట్రపై అనుమానం బలపడిందని సజ్జల వెల్లడి
- సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ రాద్ధాంతం అని విమర్శలు

పెన్ పవర్ డెస్క్:సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ అనుబంధ ప్రచార సంస్థలు పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర అని ఆయన ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం ఒక టీవీ చర్చా కార్యక్రమంలో

వివరాలు 2లో..




## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం.. ఒకేసారి 479 డ్రోన్లతో దాడి!

- ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రత పెరుగుదల
- మూడేళ్ల యుద్ధంలో ఎన్నడూ లేనంతగా 479 డ్రోన్లు, 20 క్షిపణులతో దాడి
- మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రాంతాలే లక్ష్యంగా దాడులు
- 277 డ్రోన్లు, 19 క్షిపణులను కూల్చేశామన్న ఉక్రెయిన్ వాయుసేన

పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న సంఘ ర్షణలో రష్యా దాడుల తీవ్రతను పెంచింది. తమ వాయుసేన స్థావరాలపై ఉక్రెయిన్ దాడులకు ప్రతిగా మాస్కో కఠినంగా స్పంది స్తోంది. గత మూడేళ్ల యుద్ధ కాలం లో ఎన్నడూ లేని విధంగా, ఏకంగా 479 డ్రోన్లు,

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# మళ్లీ అదే తప్పు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.

అనేక కార్యక్రమాలకు పిలుపు నిచ్చినా...

అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శు భకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.

వెన్నుపోటు దినం జరిపినా...

ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదా?

జగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చె పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

# ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను

- మొదటి పేజీ తరువాయి

కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. పార్వతీపురం సమీపంలోని చినబొండపల్లిలో టీడీపీ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.... "ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంటా, ఇక ఊరుకునేది లేదు... ఉద్దేశపూర్వకంగా టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తా" అని స్పష్టం చేశారు.

### 6 శాసనాలు నరనరాన ఎక్కించాలి

యువగళం పాదయాత్ర చేసినపుడు మీ ప్రాంతానికి రాలేకపోయా, విశాఖ వరకు వచ్చి ఆగిపోయాను. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రగా రావాలని భావించా, బాబుగారి అరెస్టు వల్ల ఆపాల్సి వచ్చింది. శంఖారావం కార్యక్రమంలో మీవద్దకు వచ్చా. జిల్లాకు వచ్చినపుడు ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తలను కలుస్తానని ఇచ్చిన హామీమేరకు మీ ముందు నిలబడుతున్నా. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును నిర్దేశిస్తూ ఆరుశాసనాలు ప్రకటించాం. తెలుగుజాతి విశ్వఖ్యాతి, అన్నదాత కు అండగా, యువగళం, స్త్రీశక్తి, సోషల్ రీఇంజనీరింగ్ %-% పేదల సేవలో, కార్యకర్తే అధినేత. ఒకటికి 10సార్లు మాట్లాడి ఈ శాసనాలు పెట్టాం. సామాన్య కార్యకర్త నుంచి పొలిట్ బ్యూరో వరకు ఇదే లైన్ నరనరాన ఎక్కించాలి.

### కార్యకర్తల ఆకాంక్షలమేరకు నేతలు పనిచేయాలి

ఈరోజు మనం అధికారం పీఠంపై కూర్చోవడానికి కార్యకర్తలే కారణం. కార్యకర్తల ఆకాంక్షల నాయకులు పనిచేయాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం కేడర్ కష్టపడాలి. సమస్యలుంటే మాట్లాడాలి, పోరాడాలి, సాధించాలి. తల్లికివందనం పథకం కింద త్వరలో ఒకేసారి తల్లుల ఖాతాలో డబ్బు వేస్తున్నాం. సంక్షేమంలో వెనకడుగు వేసేది లేదు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నాం. గత అయిదేళ్ల విధ్వంసక పాలన వల్ల అన్నీ ఒకేసారి చేయాలంటే డబ్బు మనవద్ద లేదు. దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రామం, జోనల్, మండలం, జిల్లాస్థాయిల్లో ఎక్కడిక్కడే సమస్యలు పరిష్కరించాలి. సాధ్యం కాకపోతే మా దృష్టికి తేవాలి. పార్టీపై అలిగి ఇళ్లలో కూర్చుంటే రాష్ట్రానికి అన్యాయం చేసిన వారవుతారు.

### అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో లాగే ఉండాలి

వైసీపీ అధినేత జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా బెంగుళూరులో ప్యాలెస్ లో పడుకుంటారు. కార్యకర్తలను కలవరు. ఆయన ఇంటిముందు గేటు 30 అడుగులు కట్టారు. ఓడిపోయాక కార్యకర్తలు లోపలకు వెళ్లకుండా జైలుమాదిరి గేటు కట్టుకున్నాడు. కార్యకర్తలను కలవరు, వారు చెప్పింది వినరు. అధికారంలో ఉన్నా మనం ప్రతిపక్షంలో మాదిరి వ్యవహరించాలి. 10 నిర్ణయాల్లో 3 తప్పు అవుతాయి, సరిచేసుకుంటాం. ఇది మన ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం, సంక్షేమం అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతాం. గత ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటాం. మీ భవిష్యత్తుకు నాది బాధ్యత. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల వివరాలిస్తే పార్టీ కార్యాలయం ద్వారా పరిష్కరిస్తాం" అని మంత్రి లోకేశ్ చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ కిడారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు

అమరావతి మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై సాక్షి టీవీకి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు ఈరోజు ఉదయం అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అరెస్ట్ చేసి, విజయవాడకు తరలిస్తున్నారు. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

కొన్ని రోజుల క్రితం సాక్షి ఛానల్‌లో ప్రసారమైన ఒక చర్చా కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణం రాజు అమరావతిని ఉద్దేశించి, "అమరావతి దేవతల రాజధాని కాదు, వేశ్యల రాజధాని" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద దుమారం రేపాయి. ఈ చర్చా కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణం రాజు వ్యాఖ్యలను సమర్థించేలా మాట్లాడారని అమరావతి ప్రాంత మహిళలు ఆరోపించారు.

ఈ వ్యాఖ్యలపై మహిళా సంఘాలు, వివిధ రాజకీయ పక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించాయి. పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా దాఖలయ్యాయి. ముఖ్యంగా, అమరావతి రాజధాని ప్రాంత మహిళలు తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టులు కృష్ణం రాజు, కొమ్మినేని శ్రీనివాసరావులపై ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, తాడికొండ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలోని దళిత మహిళలను అవమానించారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష కూడా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు, సాక్షి ఛానల్‌లో ప్రసారమైన సదరు డిబేట్ వీడియోను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం, ఆదివారం సాయంత్రం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. జర్నలిస్ట్ కృష్ణం రాజును ఏ1గా, కొమ్మినేని శ్రీనివాసరావును ఏ2గా, సాక్షి ఛానల్ యాజమాన్యాన్ని ఏ3గా ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, ఐటీ చట్టం కింద నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో, కేసు తీవ్రత దృష్ట్యా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రత్యేక పోలీస్ బృందాలు సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి ఆయన్ను అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం ఆయన్ను విజయవాడకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి, ఆ తర్వాత గుంటూరు లేదా మంగళగిరి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది.

# ఏపీలో పలు జిల్లాల్లో భానుడి భగభగలు

ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం విభిన్నంగా కొనసాగుతోంది. ఒకవైపు పలు జిల్లాలు తీవ్రమైన ఎండలతో మండిపోతుండగా, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

### మంగళవారం (జూన్ 10) పలు జిల్లాల్లో తీవ్ర ఉక్కపోత

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, మంగళవారం రాష్ట్రంలోని విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తీవ్రమైన ఉక్కపోత వాతావరణం నెలకొంటుంది. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుండి 42.5 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

### బుధవారం (జూన్ 11) కూడా కొనసాగనున్న ఎండలు

ఇక బుధవారం కూడా ఎండల తీవ్రత తగ్గకపోవచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ రోజు కూడా పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుండి 41 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.

నేడు పలుచోట్ల 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

ఇదిలా ఉండగా, సోమవారం (జూన్ 9) రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట, మన్యం జిల్లా గంగన్నదొరవలస, కృష్ణా జిల్లా పెనుమల్లి, ప్రకాశం జిల్లా మాలెపాడులో 40.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

### కొన్ని జిల్లాల్లో వర్షాలకు అవకాశం

మరోవైపు, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు వర్ష సూచన కొంత ఉపశమనం కలిగించేలా ఉంది. అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ వర్షాల వల్ల ఆయా ప్రాంతాల్లో ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఊరట లభించే వీలుంది. మొత్తం మీద రాష్ట్రంలో కొన్నిచోట్ల ఎండల తీవ్రత, మరికొన్ని చోట్ల వర్షాలతో మిశ్రమ వాతావరణం కొనసాగుతోంది.

# మిల్లెట్స్ హబ్‌గా హైదరాబాద్: గ్లోబల్ సెంటర్‌కు కేంద్ర మంత్రి శంకుస్థాపన

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం హైదరాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్ - భారత సిరిధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) ప్రాంగణంలో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్'కు ఆయన శంకుస్థాపన చేశారు. సిరిధాన్యాల రంగంలో పరిశోధన, అభివృద్ధి, శిక్షణతో పాటు వాటి ప్రాచుర్యం కల్పించే దిశగా ఈ కేంద్రం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్ల ప్రాముఖ్యతను మరింతగా పెంపొందించేందుకు ఈ కేంద్రం మార్గదర్శకంగా పనిచేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, వ్యవసాయ పరిశోధకులు, శాస్త్రవేత్తలు, రైతులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రులతో మంత్రి తుమ్మల భేటీ

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హైదరాబాద్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, భగీరథ్ చౌదరిలతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన పలు అభ్యర్థనలతో కూడిన వినతిపత్రాన్ని వారికి అందజేశారు. తెలంగాణలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల తన లేఖలో ప్రధానంగా కోరారు. ఆయిల్‌పామ్ గెలలకు కనీస మద్దతు ధర క్వింటాలుకు 25 వేల రూపాయలుగా నిర్ణయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయిల్‌పామ్ దిగుమతి సుంకాన్ని తగ్గించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

# మలేసియాలో ఘోర ప్రమాదం.. బస్సు, వ్యాన్ ఢీ, 15 మంది దుర్మరణం

- మొదటి పేజీ తరువాయి

దీంతో బస్సు సిబ్బంది సహా 15 మంది మరణించగా, మరో 33 మంది గాయపడ్డారు. థాయ్‌లాండ్ సరిహద్దు సమీపంలోని ఈస్ట్-వెస్ట్ హైవేపై గెరిక్ పట్టణం వద్ద ఈ విషాదం చోటుచేసుకుంది. మలేసియాలో గత పదేళ్లలో ఇదే అత్యంత ఘోరమైన ప్రమాదమని అధికారులు తెలిపారు. మరణించిన వారిలో 14 మంది విద్యార్థులేనని చెప్పారు. బస్సు అదుపుతప్పి మినీవ్యాన్ ను వెనుక నుంచి ఢీకొట్టినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పోలీసులు చెప్పారు. రెస్క్యూ సిబ్బంది వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆకుపచ్చ రంగు బస్సు కుడివైపునకు బోల్తాపడి వెనుక భాగం నుజ్జునుజ్జు కాగా, ఎరుపు రంగు మినీవ్యాన్ రోడ్డు పక్కన ఉన్న కందకంలోకి దూసుకెళ్లింది. "కొంతమంది బాధితులు స్వయంగా బయటపడగా, మరికొందరు బయటకు విసిరివేయబడ్డారు. ఇంకొందరు బస్సులోనే చిక్కుకుపోయారు" అని చెప్పారు. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు హైడ్రాలిక్ కట్టర్‌ను ఉపయోగించాల్సి వచ్చిందని తెలిపారు. మృతుల్లో సుల్తాన్ ఇద్రిస్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీకి చెందిన 14 మంది విద్యార్థులతో పాటు బస్సు అటెండెంట్ ఉన్నారని అత్యవసర సేవల విభాగం ధృవీకరించింది. గాయపడిన 33 మందిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని ఆసుపత్రికి తరలించారు. బాధితులంతా 21 నుంచి 23 ఏళ్ల మధ్య వయస్కులే. ఈశాన్య మలేసియాలోని జెర్తే పట్టణం నుంచి నిన్న వీరు బయలుదేరగా.. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటిగంట సమయంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు.

# సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకున్న కఠిన నిర్ణయంతో పాకిస్థాన్ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో, ఇప్పటికే నీటి కొరతతో అల్లాడుతున్న పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు సింధు నదీ వ్యవస్థ నుంచి అందే నీటిలో భారీగా కోత పడింది. జూన్ 5న సింధు బేసిన్ నుంచి పాక్ డ్యామ్‌లకు 1,24,500 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదలైందని, గత ఏడాది ఇదే సమయానికి ఇది సుమారు 1,44,000 క్యూసెక్కులుగా ఉందని పాకిస్థాన్ ఇండస్ రివర్ సిస్టమ్ అథారిటీ (ఐఆర్‌ఎస్‌ఏ) నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన నీటి విడుదలలో ఏడాది ప్రాతిపదికన 13.3 శాతం తగ్గుదల నమోదైంది. ఈ నీటి కొరత ఖరీఫ్ పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాకిస్థాన్‌లోని సింధు నదీ వ్యవస్థకు అనుసంధానించిన నదులు, జలాశయాల్లో నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయని, దీంతో అక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ ఏకే బజాజ్ తెలిపారు. సాధారణంగా జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో పాక్ పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని, అప్పటివరకు ఈ సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.

పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటన అనంతరం భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం రావి, జీలం, సింధు నదులు పాకిస్థాన్‌కు కేటాయించబడినప్పటికీ, అవి భారత్ గుండా ప్రవహించి పాక్‌లోకి వెళతాయి. సట్లెజ్, బియాస్, చీనాబ్ నదులపై భారత్‌కు హక్కులున్నాయి. పశ్చిమ నదుల జలాలను కూడా పాక్‌కు నష్టం వాటిల్లకుండా వాడుకునే హక్కు భారత్‌కు ఉంది. ఒప్పందం నిలిపివేతతో పశ్చిమ నదుల ప్రవాహాన్ని భారత్ కొంతవరకు నియంత్రించగలుగుతోంది.

అంతేకాకుండా, నదుల నీటిమట్టంపై భారత్ సమాచారం పంచుకోకపోవడంతో వర్షాకాలంలో పాకిస్థాన్‌కు వరద ముప్పు కూడా పెరిగిందని ఏకే బజాజ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, సింధు జలాల ఒప్పందంపై తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ పాకిస్థాన్ ఇప్పటికే నాలుగుసార్లు భారత్‌కు లేఖలు రాసింది. పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తాజా ఈ లేఖలను భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపగా, వాటిని విదేశాంగ శాఖకు పంపించారు. అయితే, పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపేంతవరకు ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండబోదని భారత్ స్పష్టం చేసింది.

# కొమ్మినేని అరెస్ట్ పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర

- మొదటి పేజీ తరువాయి

జరిగిన చిన్న సంఘటనను అడ్డం పెట్టుకుని, మూడు రోజులుగా రాద్ధాంతం చేసి, దాని పరాకాష్ఠగా కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్ట్ చేయించారని సజ్జల ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం సాక్షి ఛానల్‌లో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి మూలమని సజ్జల తెలిపారు. ఆ విశ్లేషకుడు "అమరావతి చుట్టుపక్కల" అంటూ ప్రస్తావించినప్పుడు, కార్యక్రమ మోడరేటర్‌గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు జోక్యం చేసుకుని, "అవన్నీ ఎందుకులేండి, ఆ పేరు చెబితే దైవదూషణలా భావిస్తారు, జాగ్రత్తగా ఉండండి" అని వారించినట్లు సజ్జల గుర్తుచేశారు. ఆ వ్యాఖ్య అక్కడితో ముగిసిపోయిందని, దానిని ఛానల్ గానీ, పత్రిక గానీ పునరావృతం చేయలేదని, కృష్ణంరాజు గానీ, కొమ్మినేని గానీ ఆ తర్వాత ఆ అంశంపై ఎక్కడా మాట్లాడలేదని ఆయన అన్నారు. అయితే, 7వ తేదీ ఉదయం నుంచి తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీకి చెందిన మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లు ఈ అంశాన్ని పట్టుకుని దుష్ప్రచారం మొదలుపెట్టాయని సజ్జల ఆరోపించారు. చంద్రబాబు కుమారుడు లోకేశ్ అదేరోజు మధ్యాహ్నం 3 లేదా 3:30 గంటలకు ట్వీట్ చేసిన తర్వాత, ఇదంతా ఒక ఆర్గనైజ్డ్ వ్యవహారంలా జరుగుతోందన్న అనుమానం తమకు కలిగిందని ఆయన పేర్కొన్నారు. "సాక్షి మీడియా జగన్ కుటుంబానికి చెందింది కాబట్టి, వారిపై వ్యక్తిగత దాడులు మొదలుపెట్టారు. ఛానల్ ఉద్దేశం ఇది కాదని, ఎడిటర్ ఉద్దేశం కాదని, కొమ్మినేని గారి ఉద్దేశం కూడా కాదని, చివరకు ఆ విశ్లేషకుడు కూడా ఆ వ్యాఖ్యను ఉద్దేశపూర్వకంగా పొడిగించలేదు" అని సజ్జల వివరించారు. సాక్షి మీడియా ఈ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని, ఇలాంటి వాటిని ప్రోత్సహించబోమని, ఖండిస్తున్నామని ప్రకటన చేసిందని, విశ్లేషకుడు కృష్ణంరాజు కూడా తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారని తెలిపారు. వైసీపీ కూడా పార్టీపరంగా దీనిని ఖండించిందని, ఇలాంటి వాటికి ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేసిందని అన్నారు. తమ హయాంలో ఏబీఎన్, టీవీ5 వంటి ఛానళ్లలో జగన్ పైనా, వైసీపీ నేతలపైనా వందలకొద్దీ చర్చల్లో దుర్భాషలాడారని, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని, తాము అధికారంలో ఉన్నప్పుడు వాటిని పట్టించుకోలేదని సజ్జల అన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలనే ఉద్దేశంతోనే వాటిని వదిలేశామని, కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం లేని సమస్యలను సృష్టించి, అసలు విషయాలను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. "ఇది చంద్రబాబు గారికి పాత అలవాటే. బలహీనులు, అసమర్థులు, పిరికివాళ్లు, సత్తా లేనివాళ్లు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడతారు" అని సజ్జల వ్యాఖ్యానించారు.

# ఒక్కొక్క కార్యాలయానికి రూ.10 లక్షలు ఇస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఉంటుందన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం గల భారతీయుల్లో 30% తెలుగువారేనని, ఈ ప్రగతిని కొనసాగించాలన్నారు.

### అభివృద్ధి, సంక్షేమ హామీలు

ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, 'తల్లికి వందనం' ఈ నెలలోనే ప్రారంభించి, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. దీపం పథకం లబ్ధిదారులకు నేరుగా నగదు జమ చేస్తామన్నారు. పోలవరం 2027 నాటికి, అమరావతి 2028కి, భోగాపురం విమానాశ్రయం 2026 నాటికి పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. విశాఖ, విజయవాడల్లో మెట్రో రైళ్లు, విశాఖ రైల్వే జోన్, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు వేగవంతం చేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా, కేంద్ర సహకారంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించగా సీఎం అభినందించారు.

# 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం కక్షసాధింపులకు పరాకాష్ఠ

- మొదటి పేజీ తరువాయి

అధికార దుర్వినియో గానికి పాల్పడుతూ, భిన్నాభిప్రాయాలను అణచివేస్తోందని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని విమర్శలు గుప్పించారు. కొమ్మినేని అరెస్టు ఈ కోవలో జరిగిన కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఈ మేరకు జగన్ ట్వీట్ చేశారు.

"ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా, ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు.

తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుగారిని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా?

ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబుగారు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారు. కొమ్మినేనిగారిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడు. ఆయన నిష్పక్షపాతంగా డిబేట్లు చేయడం తట్టుకోలేక 2014-19 మధ్య ఆ ఛానల్‌పై ( గతంలో, సాక్షి కాదు) ఆంక్షలు విధించారు. ఇప్పుడుకూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్షసాధిస్తున్నారు. కొమ్మినేని గారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. చంద్రబాబుగారూ.. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే. అందులో ఏడాది గడిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని, చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. చెడు సంప్రదాయాలకు నాందిపలుకుతూ ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుంది, అది రెండింతలవుతుందని మర్చిపోకండి" అంటూ జగన్ హెచ్చరించారు.

# ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం.. ఒకేసారి 479 డ్రోన్లతో దాడి!

- మొదటి పేజీ తరువాయి

20 క్షిపణులతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడినట్లు కీవ్ వాయుసేన వర్గాలు ధృవీకరించాయి. ఈ దాడులు ప్రధానంగా మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నాయని ఆ వర్గాలు తెలిపాయి.

### కీవ్ ప్రతిఘటన.. అంతర్జాతీయ ఆందోళన

రష్యా ప్రయోగించిన ఆయుధాల్లో అత్యధిక భాగం తమ గగనతల రక్షణ వ్యవస్థలు మార్గమధ్యంలోనే కూల్చివేశాయని ఉక్రెయిన్ ప్రకటించింది. మొత్తం 277 డ్రోన్లు, 19 క్షిపణులను నిర్వీర్యం చేసినట్లు పేర్కొంది. కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే నిర్దేశిత లక్ష్యాలను ఛేదించగలిగాయని వెల్లడించింది. సాధారణంగా రష్యా డ్రోన్ దాడులు సాయంత్రం మొదలై తెల్లవారే వరకు కొనసాగుతున్నాయి.

ఇటీవల కాలంలో మాస్కో పౌర నివాసాలపై దాడులకు పాల్పడుతోందన్న విమర్శలు అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్నాయి. ఈ దాడుల కారణంగా ఇప్పటివరకు సుమారు 12,000 మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి.

### రష్యా నౌకాదళానికి పుతిన్ కొత్త దిశ

ఉక్రెయిన్‌పై వైమానిక దాడులను తీవ్రతరం చేయడంతో పాటు, రష్యా తన నౌకాదళాన్ని బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించింది. ఈ మేరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తమ దేశ నౌకాదళం కోసం రూపొందించిన సరికొత్త వ్యూహానికి ఆమోదముద్ర వేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నౌకాదళంగా రష్యా నేవీని తీర్చిదిద్దడమే ఈ వ్యూహం యొక్క ప్రధాన లక్ష్యమని క్రెమ్లిన్ ప్రతినిధి నికోలాయ్ పత్రుషెవ్ వెల్లడించారు. అయితే, ఈ ప్రణాళికకు సంబంధించిన మరిన్ని వివరాలను ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం చైనా, అమెరికా తర్వాత రష్యా మూడో అతిపెద్ద నౌకాదళాన్ని కలిగి ఉంది.

## సింహ వాహనంపై యోగ నారాయణ స్వామి అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు



**తిరుపతి పెన్ పవర్ జూన్ 10 :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం యోగ నారాయణ స్వామి అలంకారంలో స్వామివారు సింహ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఉదయం 8 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5 గం.లకు ఊంజల్ మండపంలోకి శ్రీవారు వేంచేపు చేస్తారు. అనంతరం సా. 5.30 - 6.30 గం.ల వరకు ఊంజల్ సేవ జరుగనుంది. రాత్రి 7 గం.లకు ముత్యపు పందిరి వాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు. వాహన సేవలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# వైభవంగా గోవిందుడి రథోత్సవం





**తిరుమల పెన్ పవర్ జూన్ 10 :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన సోమవారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 6.15 గంటలకు ప్రారంభమైన రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీరోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపానికి చేరుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు గోవిందనామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. భక్తులు అడుగడుగునా టెంకాయలు కొట్టి స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనసు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో తత్త్వజ్ఞానమిదే. అనంతరం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి, నమ్మాళ్వార్ల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పలురకాల పండ్లరసాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు స్వామివారికి ఊంజల్‌సేవ జరగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. రథోత్సవంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఎఫ్‌ఎ అండ్ సిఏవో శ్రీ బాలాజి, ఎస్ ఇ-2 శ్రీ జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఈవో శాంతి, ఇతర ఇంజినీరింగ్ పలుశాఖల అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**జూన్ 10న చక్రస్నానం :**

శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జూన్ 10న మంగళ వారం ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు (ఆళ్వార్ తీర్థం నందు) స్నపన తిరుమంజనం, చక్రస్నానం వైభవంగా జరుగనుంది. సా. 4.30 గంటలకు స్వామి, అమ్మవార్లు బంగారు తిరుచ్చిపై, చక్రతాళ్వార్ పల్లకీలో ఊరేగింపుగా పిఆర్.తోట నుండి సాయంత్రం 6 గంటలకు శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకుంటారు. రాత్రి 07.00 గం.లకు శ్రీవారు ఉభయ నాంచారులతో బంగారు తిరుచ్చినందు చక్రత్తాళ్వార్ లతో నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు జరుగనుంది. అనంతరం రాత్రి 8.40 - 9.30 గం.ల మధ్య ధ్వజారోహణం మరియు ఆస్థానంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# యోగాను ప్రతి ఒక్కరు దైనందిక జీవనంలో భాగం కావాలి






**కర్నూలు, పెన్ పవర్ జూన్ 9 :** ప్రజలు యోగాను తమ దైనంది జీవనం లో భాగంగా చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ నుండి రాజవిహార్ వరకు నిర్వహించిన మాస్ ర్యాలీని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మూడు రంగుల బెలూన్లను గాలిలోకి వదిలి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా గ్రామ, మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో యోగా కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ రంగోలి, వ్యాసరచన, వకృత్వ, యోగా పోటీలతో పాటు జిల్లా వ్యాప్తంగా ర్యాలీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలు యోగ పట్ల మంచి అవగాహనతో ఉన్నారని, యోగాను ప్రాక్టీస్ చేస్తూ ఉన్నారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటానికి మరియు మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా కార్యక్రమాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని లబ్ధి పొందాలని జాయింట్ కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. యోగా ద్వారా ఆరోగ్యం, యోగాతో రోగాలు దూరం, యోగాతో మనసు ప్రశాంతంగా ఉంటుంది, యోగా ద్వారా ఆరోగ్యం ఆనందం పొందండి అని ర్యాలీలో ప్రజలు నినాదాలు చేస్తూ మరియు ప్లకార్డులు ప్రదర్శిస్తూ పాల్గొన్నారు. ర్యాలీ లో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి టి సి శాంత కుమారి,డి ఎస్ ఓ రాజా రఘువీర్, డిఎంహెచ్ఓ శాంతి కల తరువాయి 4లో..

## యోగా గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అనంతపురం, పెన్ పవర్ జూన్ 09 :** యోగా గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని 65వ వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి యోగా గురించి జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామస్థాయిలో, వార్డు స్థాయిలో, హాబిటేషన్ల స్థాయిలో, అన్ని నివాస ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి సచివాలయ స్థాయిలో సచివాలయ ఉద్యోగులు ఆ సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు యోగా గురించి అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీలను నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ యోగాని ప్రాక్టీస్ చేయాలని వారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ డా.పావని, ఎస్ఈ చంద్రశేఖర్, తహసీల్దార్ హరికుమార్, స్థానిక కార్పొరేటర్లు చంద్రమోహన్ రెడ్డి, శేఖర్ బాబు, ఫుడ్ కంట్రోల్ అధికారి, ఆయుష్ అధికారులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను వేగంగా పరిష్కరించాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 09 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారు ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 583 ఆర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపించాలన్నారు. నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బంది కొరతతో ట్రాఫిక్ ఇబ్బందులు



**శ్రీకాళహస్తి /పెన్ పవర్ /ప్రతినిధి/ జూన్ 9 :** ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి నిత్యం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. దీంతో పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది. దీనికి తోడు గతంలో ట్రాఫిక్ సిబ్బంది షిఫ్ట్ కి పదిమంది చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు తగ్గట్టు సిబ్బంది లేక ప్రస్తుతం సీఐ ఎస్ఐ స్థాయి అధికారులే ట్రాఫిక్ కంట్రోల్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

## సూళ్లూరుపేటలో గుడ్ మార్నింగ్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఎమ్మెల్యే

### ప్రజా సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ దృష్టి



**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 9 :** సూళ్లూరుపేట పట్టణం లోని 18వ వార్డ్‌లో జరిగిన గుడ్ మార్నింగ్ సూళ్లూరుపేట కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. వార్డ్‌లోని వీధుల్లో తిరుగుతూ అక్కడ ప్రజలను కలుసుకుని ఆమె దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి ఆదేశాలు ఇచ్చారు, ఇక్కడ ప్రధానముగా రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది,ఈ సందర్భముగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ మునిసిపాలిటీల్లో ప్రతి వార్డులోని ప్రజలను కలుసుకొని సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం కోసం గుడ్ మార్నింగ్ సూళ్లూరుపేట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు ఆకుతోట రమేష్,కార్యదర్శి ఏజీ కిషోర్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పచ్చువ మాధవ నాయుడు, టిడిపి నేతలు పోలూరు శ్రీనివాసులు, రాధాకృష్ణ, పోలూరు అమరావతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డ్స్ పొందిన విద్యార్థులకు రూ.20 వేల నగదు, మెడల్స్, మొమెంటోల బహూకరణ







**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 09 :** రాష్ట్ర ప్రభుత్వం మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం చిత్తూరు పట్టణం నాగయ్య కళాక్షేత్రం నందు జిల్లా విద్యా శాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 - 2025 విద్య సంవత్సరంలో నిర్వహించిన 10వ తరగతి అత్యధిక మార్కులు సాధించిన 190 మంది మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన 33 మంది విద్యార్థులకు చిత్తూరు జిల్లాకు చెందిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ - 2025 అవార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి, ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు ఎంఎల్ఏ డాక్టర్ వి.యం.థామస్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు ఎంఎల్ఏలు గురజాల జగన్ మోహన్, డా. కె.మురళి మోహన్‌లు, నగర పాలక సంస్థ మేయర్ అముద, చుడా ఛైర్మన్ కఠారి హేమలత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ ద్వారా చేపట్టిన వినూత్నమైన కార్యక్రమాలలో భాగంగా గత మూడు నెలల ముందరు పేరెంట్ టీచర్ మీటింగ్ ను విజయవంతంగా నిర్వహించి విద్యార్థి విద్యా ప్రమాణాల పై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పరస్పరం కలిసి చర్చించి విద్యార్థి ఉన్నతికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. 10 వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డ్స్ పేరుతో కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థుల అభ్యున్నతికి సహకరం అందిస్తున్నారన్నారు. షైనింగ్ స్టార్ కార్యక్రమం ప్రతి ఏడాది కొనసాగుతుందని, ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.20 వేలు నగదు బహుమతి తో పాటు మెడల్స్, మొమెంటో లు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వం పెంచడానికి పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. గౌ. భారత ప్రధాని నరేంద్ర మోడి మరియు గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల ఆధ్వర్యంలో మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పాఠశాలల యాజమాన్యాలు యోగాంధ్ర కార్యక్రమం ద్వారా విద్యార్థులకు యోగా అభ్యాసనాలు నేర్పించాలని, తద్వారా విద్యార్థులు మానసిక తరువాయి 5లో..

# 'స్వర్ణాంధ్ర -2047' విజన్ అమలుకు మరింత ఊతం

- జిల్లా, నియోజకవర్గ కార్యాలయాల ఏర్పాటు కొత్త చరిత్ర - ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - 26 జిల్లా, 175 నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం





**అమరావతి, పెన్ పవర్ జూన్ 9 :** జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయం లేదని...ఇప్పుడు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరిందని ముఖ్యమంత్రి అన్నారు. కార్యాలయం ఏర్పాటుతో పాటు 9 మందితో టీమ్ కూడా ఇస్తున్నామని... ఇక విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకువెళ్లాల్సింది మీరేనని ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అధికారులను ఉద్దేశించి ముఖ్య మంత్రి అన్నారు. ఎమ్మెల్యేలకు ఇది ఒకమంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల్ని భాగస్వాముల్ని చేయాల్సిందిగా సూచించారు. సోమవారం సచివాలయం నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు.. వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులతో విజన్ అమలుపై చర్చించారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని, ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎమ్మెల్యే అధ్యక్షుడిగా యాక్షన్ ప్లాన్ యూనిట్ :**

'నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్‌కు ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, మున్సిపాలిటీ / నగర పంచాయతీ ఛైర్మన్, ఆర్డీఓ/సబ్ కలెక్టర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా ఉంటారు. నియోజకవర్గ కేంద్రానికి తరువాయి 4లో..

## తిరుపతి జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో యోగ అవగాహన ర్యాలీ నిర్వహించిన డీఎస్పీ ప్రసాద్




**తిరుచానూరు/ పెన్ పవర్/ జూన్ 9 :** తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు తిరుచానూరు పోలీస్ స్టేషన్ నుంచి తిరుచానూరు బ్రిడ్జ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించిన డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి అనారోగ్య సమస్యలు మైగ్రేన్ తలనొప్పి కీళ్ల నొప్పులు మనోవేదన నుంచి దూరం చేస్తుంది అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగాని ఈరోజు చేస్తే మంచిదని తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుచానూరు సిఐ సునీల్ కుమార్. ఎస్సై జగన్నాథం. ఎస్సైసాయినాథ్ చౌదరి. ఎస్సై అరుణ. తిరుచానూరు పోలీస్ సిబ్బందితోపాటు ప్రజలందరూ కూడా పాల్గొన్నారు.

## జూన్ 11న 12 గం.టల పాటు నిరంతరంగా ఉపనిషత్తుల సందేశం

**తిరుమల పెన్ పవర్ జూన్ 10 :** తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ సౌజన్యంతో జాతీయ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో జూన్ 11న తిరుపతి, అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 07 గం.ల నుండి రాత్రి 07.00 గం.ల వరకు నిరంతరంగా ఉపనిషత్తుల సందేశంపై వ్యాఖ్యానం జరుగనుంది. ఈ కార్యక్రమానికి పౌరాణిక శిరోమణి, ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీ పొన్నా కృష్ణమూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో తైత్తిరీయోప నిషత్, మాండూక్యోపనిషత్తు, ప్రశ్నోపనిషత్తు, కేనోపనిషత్తు, ఐతరేయోపని షత్తు, కఠోపనిషత్తు అంశాలపై నిర్విర్వామంగా వ్యాఖ్యానించనున్నారు.

## కొత్త బోరు మంజూరు కోసం...



**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 09 :** సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి వెంటనే సమస్యలను పరిష్కరం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కు జిల్లా పరిధి లోని బంగారుపాళ్యం మండలం నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి సమస్యల అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి,డి ఆర్ ఓ. కె .మోహన్ కుమార్,డిప్యూటీ కలెక్టర్లు అనుపమ,జయలక్ష్మి, ఆర్డీఒశ్రీనివాసులు తో కలసి అర్జీదారుల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు.

**అందులో అర్జీ వివరాలు.** 1బంగారు పాళ్యం మండలం, జిలేడుపల్లి పంచాయతీ, జె.కొత్తూరు ఎస్టీ కాలని (ఎస్టీ కాలని)కి నందు త్రాగునీటి కి చాలా ఇబ్బంది గా ఉందని కొత్త బోరు వేసి విద్యుత్ కనెక్షన్ తో పాటు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని కోరుతూ కస్తూరి,రాజమ్మ,ఈ.శిరీష,మేఘాల,ఆముదా,జయలక్ష్మి,రాధ అర్జీని జిల్లా జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. పై సమస్యల కు సంబందించి సంభందితా అధికారులకు పంపించి మీ సమస్య పరిష్కరం చూపడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు చూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా,డిఆర్డీఏ పిడి లు రవికుమార్,శ్రీదేవి, బిసి,ఎస్ సి,ఎస్ టి సంక్షేమ శాఖ లదికారు లు,రబ్బానీ బాషా,చెన్నయ్య,ఎస్.మూర్తి,జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెప్పపై విహరించిన శ్రీ పద్మావతీ అమ్మవారు





**తిరుపతి పెన్ పవర్ జూన్ 9 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాల్లో భాగంగా మూడవరోజు సోమవారం పద్మసరోవరంలో శ్రీ పద్మావతీ అమ్మవారు తెప్పపై మూడు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు. మధ్యాహ్నం 03.00 నుండి 4.30 గంటల వరకు స్వామి వారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ చలపతి ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా జ్యేష్ఠాభిషేకం ప్రారంభం







**తిరుమల పెన్ పవర్ జూన్ 10 :** తిరుమల శ్రీవారి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. జ్యేష్ఠమాసంలో జ్యేష్ఠా నక్షత్రానికి ముగిసేట్లుగా ప్రతి సంవత్సరం మూడురోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్ఠాభిషేకం నిర్వహిస్తారు. తరతరాలుగా అభిషేకాలతో అత్యంత ప్రాచీనమైన స్వామివారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షించేందుకు 1990వ సంవత్సరంలో ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలోని సంపంగి ప్రదక్షిణంలో ఉన్న కల్యాణమండపంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఋత్వికులు శాంతిహోమం నిర్వహించారు. శతకలశ ప్రతిష్ఠ ఆవాహన, నవకలశ ప్రతిష్ఠ ఆవాహన, కంకణ ప్రతిష్ఠ అనంతరం స్వామి, అమ్మవార్లకు అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం చేసి కంకణధారణ చేశారు. ఆ తరువాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో వేదపండితులు శ్రీసూక్తం, భూ సూక్తం, పురుష సూక్తం, నీలా సూక్తం, నారాయణ సూక్తాలను పఠిస్తుండగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేపట్టారు.

**వజ్ర కవచంలో స్వామివారు దర్శనం :** సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వజ్రకవచాన్ని అలంకరించారు. సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులు వజ్రకవచంలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ఇదిలా ఉండగా మంగళవారం ముత్యపు కవచంతో, బుధవారం స్వర్ణ కవచంతో స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 242 అర్జీలు





**తిరుపతి, జూన్ 9 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :**

రెవెన్యూ -129, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -9, పంచాయతీ రాజ్ -14, పోలీస్ శాఖ - 10, రూరల్ పావర్టీ -03, రూరల్ డెవలప్మెంట్ -2, సివిల్ సప్లై - 07, ఎస్ ఎస్ ఎల్ ఆర్ -13, ఏపీఎస్పీడిసిఎల్ -3, ఏపిఎస్డబ్ల్యుఆర్ఐఈఎస్-22 పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -2, జి ఎస్ డబ్ల్యు ఎస్ -1, స్కూల్ ఎడ్యుకేషన్ - 2, వాటర్ రిసోర్స్-3, ఫారెస్ట్-1, ఏపీఎస్ఆర్టీసీ -3,

మెడికల్ ఎడ్యుకేషన్-1, టీటీడీ -2, వ్యవసాయ శాఖ -1, సాంఘిక సంక్షేమ శాఖ-5, గిరిజన సంక్షేమ శాఖ-1, కార్మిక శాఖ -1, ఏపీఐఐసీ -1, సమగ్ర శిక్షణ-1, ఐ సి డి సి ఎస్ -1, మత్స్యశాఖ -1, విభిన్న ప్రతిభావంతుల శాఖ-1, కో-ఆపరేటివ్ సొసైటీ -1, స్కిల్ డెవలప్మెంట్-1, వెరసి మొత్తం 242 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## నింగ్ స్టార్స్ అవార్డులు.. : జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్.చెరుకూరి




**కడప, పెన్ పవర్ జూన్ 9 :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "షైనింగ్ స్టార్స్-2025" అవార్డులు విద్యార్థుల ఉన్నత చదువులు, ఉజ్వల భవిష్యత్తుకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం కడపలోని మాధవి కన్వెన్షన్ హాలులో.. 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్-2025 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రూ 20 వేల నగదు బహుమతి, సత్కారం చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్, ఎమ్మెల్సీలు ఎం.వి. రామచంద్రారెడ్డి, బి.రాంగోపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ కో.అపరేటివ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ జయప్రకాష్‌లు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల అభ్యసనం, కృషి, పట్టుదల ఆశయాలకు ఈ రోజు రెక్కలు వచ్చిన రోజు అని అభివర్ణించారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఒక్కో ప్రతిభ ఉందని, ఆశయం ఏదైనా కావచ్చని, ఆ రంగంలో నిష్ణాతులుగా ఎదిగి ప్రపంచ చరిత్రలో మన పేరు లిఖించబడాలి అన్న ఆశయంతో.. ముందుకు సాగాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం కష్టం కాదని, లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రణాళిక ప్రకారం, దృఢ సంకల్పంతో అడుగులేయలన్నారు. మనం ఎప్పుడూ నిత్య విద్యార్థిని అనే భావనతో ముందుకు సాగాలన్నారు. మన ఇంటి కోసం, మన సొంతం కోసమే కాకుండా.. మనతో పాటు సమాజం కోసం కూడా పాటుపడుతూ.. దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. మనతో పాటు మన ఇల్లు, మన గ్రామం, మన జిల్లా అనే దృక్పథంతో నడవాలన్నారు. మన విజయానికి చేయుతను ఇచ్చిన వారిని భవిష్యత్తులో ఎన్నడూ మారువకూడదన్నారు. మీ లక్ష్యాలను ఎప్పుడు కూడా.. వెనుకంజలో నడిపించకూడదు అని సూచించారు. అదే విధంగా ఈ రోజు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆలోచించి.. పిల్లలో ప్రతిభను వెలికి తీయాలి, వాళ్లని ప్రోత్సహించాలి, వెన్ను తట్టి లేపాలన్ని సదుద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని చెప్పారు. సమాజంలో నేడు ఎంతో పోటీ ఉందని, పిల్లల్లో కూడా ఒక్కొక్కరిలో ఒక్కొక్క రకమైన ప్రతిభ దాగి వుంటుందన్నారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల అభీష్టాన్ని గుర్తెరిగి, వారిలోని నైపుణ్యాలను వెన్ను తట్టి లేపి ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కూడా ఏ రంగంలో తమకు ఆసక్తి ఉందో ఆ రంగంలో లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అందుకోవడానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎం.వి..రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... మనం ఎదుగుతూనే మన సమాజంలో తోటి వారి ఎదుగుదలను కూడా ఆకాంక్షించే.. మనస్తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజంలో ఇంకనూ అభివృద్ధి చెందాల్సిన వారు ఎంతో మంది ఉన్నారని, వారి బంగారు భవిష్యత్తుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో 10వ తరగతి, 12వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి షైనింగ్ స్టార్స్ గా అత్యుత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులుగా అవార్డులు అందుకున్న వారు.. భవిష్యత్తులో ఉన్నత విడులతో పాటు, అత్యున్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... తల్లిదండ్రుల ఆశలను, కలలను సఫలీకృతం చేస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్ర.ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ... షైనింగ్ స్టార్స్ అవార్డులను అమలు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారి విద్యకు ఆర్థిక చేయూతను ఇవ్వడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య విధానంలో సమూలమైన మార్పులతో విద్యాభివృద్ధికి దోహదపడుతోందన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ షైనింగ్ స్టార్ -2025 ప్రోత్సాహక కార్యక్రమం.. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతోందన్నారు.

## 'స్వర్ణాంధ్ర -2047' విజన్ అమలుకు మరింత ఊతం

(3వ పేజీ తరువాయి) చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ప్రతీ నియోజకవర్గంలో ఇందుకోసం కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాం. ఈ కార్యాలయాలు... నియోజకవర్గ ఎమ్మెల్యే-1, జిల్లా నోడల్ ఆఫీసర్-1, అకడెమిషియన్-1, యువ ప్రొఫెషనల్-1, విజన్ స్టాఫ్ (GSWS)-5... ఇలా 9 మంది టీమ్‌తో పనిచేస్తారు.' అని సీఎం అన్నారు.

**వచ్చే 2 ఏళ్లలో 3వ ఆర్థిక వ్యవస్థగా భారత్ :**

'అధికారం వచ్చిన ఏడాదిలోపే విజన్ రూపొందించుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు అయ్యే నాటికి ప్రధాని నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్-2047' తీసుకువస్తే, దానికి అనుబంధంగా రాష్ట్రంలో 'స్వర్ణాంధ్ర-2047' విజన్ రూపొందించుకున్నాం. మనం ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇటీవల చేరుకుంది. వచ్చే రెండేళ్లలో 3వ స్థానం చేరుకుంటాం. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులు ఆర్జిస్తున్నారు. అందులో 30 శాతంపైనే తెలుగువారు ఉన్నారు. ఇది కొనసాగించి, మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాల్సి ఉంది.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**10 ప్రధాన సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047**

'పేదరికం లేని సమాజం, ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్..ఇలా 10 ప్రధాన సూత్రాలతో కార్యాచరణ నిర్దేశించుకున్నాం.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి**

'వాట్సప్ గవర్నన్స్ ద్వారా 400కి పైగా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. వచ్చే 2 నెలల్లో మొత్తం ప్రభుత్వ సేవల్ని మన మిత్రతో పొందవచ్చు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, సచివాలయ స్థాయిల్లో విజన్ అమలు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' రాష్ట్రంగా ఉండాలనేది మన అంతిమ లక్ష్యం. రాష్ట్రంతో పాటు 26 జిల్లాలకు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు సిద్ధం చేశాం. విజన్ యాక్షన్ ప్లాన్ పర్యవేక్షణ, అమలుకు ప్లానింగ్ విభాగం, జీఏడీ, ఐటీఈ&సీ, ఆర్టీజీఎస్, గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, ఫైనాన్స్, ఐ&పీఆర్, సీఎంఓ కలిసి పనిచేస్తున్నాయి. 26 జిల్లాలకు గాను 5 ఏళ్ల రోడ్‌మ్యాప్ రూపొందించాం. లక్ష్యాలను సాధించడం కోసం యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. స్వర్ణాంధ్ర విజన్-2047తో పాటు ఈ నాలుగేళ్లలో ఏమి చేస్తాం అనేది ప్లాన్ చేసుకోవాలి. అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం.

**ఆగస్ట్ 15 కల్లా 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత**

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు, అలాగే అమరావతిలో రతన్ టాటా హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. సేవల రంగంపై ఎక్కువ దృష్టి పెడుతున్నాం. ఆదాయం పెరిగితే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలం. టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నాం. మానవతా దృక్పథంతో పరిపాలన సాగాలి. తల్లికివందనం ఈ నెలలో ప్రారంభిస్తున్నాం. ఆగస్ట్ 15న ఫ్రీ బస్ ఇస్తాం. దీపం పథకంలో భాగంగా ఇక నుంచి అకౌంట్‌కు నేరుగా డబ్బు జమచేస్తాం. రాష్ట్రం పునర్నిర్మాస్తామని మాట ఇచ్చాం. జీరోపావర్టీ-పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆగస్ట్ 15 కల్లా 15 లక్షల బంగారు కుటుంబాలను... మార్గదర్శులు దత్తత తీసుకునేలా ప్రయత్నం చేస్తున్నాం. ఇందులో రిఫరల్ విధానం తీసుకొచ్చి ఎక్కువ మంది మార్గదర్శులను పరిచయం చేసే అధికారులను అవార్డులు ఇస్తాం.

**ప్రధానంగా 10 రంగాల అభివృద్ధి**

'1.వ్యవసాయం, 2.పాడి, మత్స్య హార్టికల్చర్ రంగాలు, 3.పరిశ్రమలు, వాణిజ్యం, లాజిస్టిక్స్, 4.సేవల రంగం, ఐటి, 5.ఆరోగ్యం, వైద్య సౌకర్యాలు, 6.విద్య నైపుణ్య అభివృద్ధి, 7.పర్యావరణం సహజ వనరుల పరిరక్షణ, 8.మౌలిక వసతులు రోడ్లు, నీటి పథకాలు, ఇల్లు, 9. పట్టణాభివృద్ధి గ్రామాభివృద్ధి, 10.పాలన సామర్థ్యం, డిజిటల్ గవర్నెన్స్... ఇలా 10 రంగాలను ప్రధానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు.

**డయాఫ్రమ్ కాపాడకపోవడం వల్లే పోలవరం ఆలస్యం**

'గత ప్రభుత్వంలో డయాఫ్రమ్ వాల్ పరిరక్షించి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయ్యేది. అయినా 2027 కల్లా పూర్తిచేస్తాం. అమరావతిని 2028 నాటికి నిర్మిస్తాం. విశాఖను ముంబైలా తీర్చిదిద్దేలా ప్రయత్నిస్తున్నాం. 2026కి భోగాపురం విమానాశ్రయం సాకారం అవుతుంది. పోలవరం-బనకచర్ల అనుసంధానం, విశాఖ-విజయవాడలో మెట్రోరైళ్లు, విశాఖ రైల్వే జోన్, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తాం.

**ఏడాదిలోనే ప్రజలకు నమ్మకాన్ని ఇచ్చాం**

'ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అన్ని వ్యవస్థలను గాడిన పెడుతున్నాం. గత ప్రభుత్వం 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో తిరిగి 78 ప్రాజెక్టులను పునరుద్ధరించాం. పరిశ్రమలు పెట్టాలంటే భయపడ్డారు...పెట్టుబడిదారుల్లో ధైర్యం నింపుతున్నాం. సమస్యలు ఉన్నా ప్రజలకు ఏడాదిలోనే ఒక నమ్మకాన్ని ఇచ్చాం. కేంద్ర సాయాన్ని తీసుకుంటున్నాం. మరింత కష్టపడాల్సి ఉంది. మనకున్న నిధులన్నీ సమీకరించి సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. 15 శాతం వృద్ధి సాధించాలి. దీనికి నిర్దిష్టమైన ప్రణాళికలు అమలు చేస్తాం.'

**రామ్మోహన్ నాయుడును అభినందించిన సీఎం**

విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు... జీరో పావర్టీ పీ4 కార్యక్రమం కింద 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రికి తెలిపారు. రామ్మోహన్ నాయుడుని అభినందించిన ముఖ్యమంత్రి... మిగిలిన ప్రజాప్రతినిధులు కూడా దత్తత తీసుకుని మార్గదర్శి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అక్రమం

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి




**అనంతపురం, పెన్ పవర్ జూన్ 9 :** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమమని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. కొమ్మినేని అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం ఆయన వైసీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సాక్షి మీడియా వేదికగా కేఎస్ఆర్ లైవ్ షో ద్వారా ప్రజల సమస్యలను కొమ్మినేని వెలుగులోకి తీసుకువస్తున్నారని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కొమ్మినేనిని అరెస్టు చేయించారని మండిపడ్డారు. లైవ్ డిబెట్‌లో కృష్ణంరాజు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే.. కొమ్మినేనిని అరెస్ట్ చేయడం ఏంటి? అని ప్రశ్నించారు. సాక్షి టీవీ డిబేట్‌లో కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను సాక్షి టీవీ, వైయస్ఆర్‌సీపీ ఖండించడమే కాకుండా తీవ్ర అభ్యంతరం తెలిపిందని గుర్తు చేశారు. కానీ చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం ఈ ఘటనను వాడుకుంటున్నారని మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్ సాక్షి మీడియా పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ఏపీలో పత్రికా స్వేచ్ఛ లేదా? మీడియా గొంతు నొక్కటమే చంద్రబాబు లక్ష్యమా? అని నిలదీశారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు... కొమ్మినేని విషయంలో ఆగమేఘాలపై స్పందించడం కుట్రలో భాగమే అన్నారు.

## అవార్డ్స్ పొందిన విద్యార్థులకు రూ.20 వేల నగదు, మెడల్స్, మొమెంటోల బహూకరణ



**(3వ పేజీ తరువాయి)** ఒత్తిడికి దూరమై ఉన్నత ర్యాంకులను సంపాదించగలరని సూచించారు. యువత క్రీడలలో కూడా రాణించాలని, క్రీడాలలో ప్రతిభ కనపరచిన వారికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు మంచి లక్షణాలను అలవరచుకోవాలని, రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనని, రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాగరిక ప్రపంచంలో సోషల్ మీడియా ఉచ్చులో చిక్కుకుపోయామని, డ్రగ్స్ మహమ్మారి కాటేస్తున్న దన్నారు. విద్యాలోకం చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదన్నారు. ప్రభుత్వ విప్ మరియు జిడి నెల్లూరు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యా చాలా ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించేలా 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డ్స్ కార్యక్రమంతో నగదు బహుమతి అందించి తోడ్పాటు అందిస్తున్నదన్నారు. షైనింగ్ స్టార్ అవార్డ్ లు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను అభినందించారు. 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధిస్తే ఇంటర్మీడియట్ లో మంచి కోర్సులు చదవచ్చని, ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధిస్తే తదుపరి డాక్టర్లు, ఇంజినీర్లు వంటి మంచి కోర్సు లలో రాణించవచ్చన్నారు. జిడి నెల్లూరు నియోజకవర్గం నుండి 40 మంది విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికీ రూ.20 వేలు చొప్పున నగదు బహుమతి అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్ డి ఏ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి చర్యలు చేపట్టిందని, భవిష్యత్తులో మరింత మంది ఉత్తమ మార్కులు సాధిస్తారని ఆకాంక్షిస్తున్నానన్నారు. గౌ. మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఎస్ ఆర్ పురంలో మహిళా డిగ్రీ కళాశాల మంజూరు చేశారని, త్వరలో పూర్తి అవుతుందని, కళాశాల మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. జూన్ 14 నుండి తల్లికి వందనం కార్యక్రమం మొదలవుతుందని, మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రారంభం అవుతుందన్నారు. ప్రపంచానికి పలు మేధావులను భారతదేశం అందిస్తుందన్నారు. 2047లో భారత దేశం ప్రపంచంలో అగ్ర స్థానంలో నిలపడంలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ప్రతిభను గుర్తించడానికి షైనింగ్ స్టార్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. 10వ తరగతి తరువాత విద్యార్థులు రాష్ట్ర, దేశ స్థాయిలో పోటీని ఎదుర్కోవలసి ఉంటుందని, తల్లిదండ్రుల మాటలు విని క్రమశిక్షణ, పట్టుదల, సమాజ విలువలను పాటిస్తూ ముందుకు వెళితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి మంచి స్థాయికి ఎదిగితే వారి తల్లిదండ్రులతో పాటు వారి గ్రామానికి గుర్తింపు వస్తుందన్నారు. మొబైలు ఫోన్ లు వాడకం, సోషల్ మీడియా మాయలో పడి విద్యార్థులు వారి విలువైన సమయాన్ని వృధా చేయవద్దని తెలిపారు. చిత్తూరు ఎంఎల్ఏ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విద్యా రంగంలో దినదినాభివృద్ధి సాధిస్తున్నదని, 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేలు నగదు పారితోషికం అందిస్తున్నదని తెలిపారు. గౌ. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదేశాల మేరకు చిత్తూరు నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకు వచ్చిందన్నారు. చిత్తూరు పట్టణానికి త్వరలో ఒక విశ్వవిద్యాలయం ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందని, పి సి ఆర్ కళాశాల వద్ద స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో జూన్ 21 జరగనున్న యోగాంధ్ర ముగింపు కార్యక్రమానికి గౌ. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి హాజరుకానున్నారని, అదే రోజు చిత్తూరులో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పూతలపట్టు ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వ బడులు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ప్రైవేట్ కళాశాల విద్యార్థులకు ధీటుగా ఉత్తమ మార్కులు సాధించారని, ఇది రాష్ట్ర ప్రభుత్వం కృషి ఫలితంగా సాధ్యమైందన్నారు. 10 వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డ్స్ పేరుతో నగదు బహుమతి అందిస్తున్నదన్నారు. విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు అందించాలని గౌ. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఉత్తమైన మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వం ప్రోత్సాహం అందించి ప్రైవేట్ బడులకు ధీటుగా ప్రభుత్వ బడుల విద్యార్థులను తీర్చిదిద్దుతుందన్నారు. ఉపాధ్యాయులు విద్యా బోధన పై దృష్టి సారించేలా రాష్ట్ర ప్రభుత్వం విధానాలను రూపొందించిందని తెలిపారు. మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల మాటలు విని క్రమశిక్షణతో చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యాబోధనతో భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజినీర్లు గా రాణించాలన్నారు. చుడా ఛైర్మన్ మాట్లాడుతూ షైనింగ్ స్టార్స్ అవార్డు పొందిన విద్యార్థులను ఆదర్శంగా మరి కొంతమంది విద్యార్థులు మంచి మార్కులు సాధించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టి అంగన్వాడీ నుండి పిజి వరకు విద్యార్థులకు ఒత్తిడి లేని ఉన్నతమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ రాజ సింహులు (దొరబాబు), చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సి కె.జయచంద్ర రెడ్డి (సి కె.బాబు) డిఈఓ వరలక్ష్మి, సమగ్ర శిక్ష పి ఓ.వెంకటరమణ, నాయకులు వి.ఆర్.రాజన్, కాజూరి బాలాజీ, షణ్ముగం,విద్యార్థులు వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాను ప్రతి ఒక్కరు దైనందిక జీవనంలో భాగం కావాలి



**(3వ పేజీ తరువాయి)** హౌసింగ్ పీడీ చిరంజీవి, డిసిఓ రామాంజనేయులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, సెట్కూర్ సీఈవో వేణు గోపాల్, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, వెంకటరమణయ్య డ్వామా పిడి, ఆయుష్ డాక్టర్ ప్రసాద్ ,మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చిన్న రాముడు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, మెప్మా, ఫారెస్ట్ అధికారులు డి ఆర్ డి ఎ, మెప్మా ఆర్పీలు, సివోలు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతిభకు పట్టం కట్టేలా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్













**తిరుపతి, పెన్ పవర్ జూన్ 9 :** ప్రతిభకు పట్టం కట్టేలా, విద్యార్థులను ప్రోత్సహించేలా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఇవ్వడం జరిగిందని రెవెన్యు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక మహతి ఆడిటోరియం నందు జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష ఆధర్వంలో 2024-25 సంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, చంద్రగిరి, తిరుపతి, సత్యవేడు ఎంఎల్ఏ లు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, కోనేటి ఆదిమూలం, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, హస్త కళా కార్పోరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ , యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్ర కోటి సదాశివం, డిప్యుటీ మేయర్ ఆర్.సి. ముని కృష్ణలతో కలసి ముఖ్య అతిథిగా రెవెన్యు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ.. ప్రతిభకు పట్టం కట్టేలా, విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేలా విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన వారికి షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ఇవ్వడం జరిగిందని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. పేదరికం వలన విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో విలువలతో కూడిన విద్య ను తీసుకువచ్చేలా విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖా మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. కేజీ నుంచి పిజి వరకు విద్యా వ్యవస్థలో ప్రక్షాళన చేసే దిశగా ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వ బడులలో విద్యా శాతం పెంచే దిశగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే దిశగా షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ఇవ్వడం జరుగుతోందని ప్రభుత్వం ఇచ్చే ఈ ప్రోత్సాహకాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించే దిశగా షైనింగ్ స్టార్ అవార్డ్ లు ఇచ్చే ఒక మంచి కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా నేడు 2024-25 విద్యాసంవత్సరంలో జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించిన 207 మంది10 వ తరగతి, 40 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థుల కు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ తో పాటు రూ.20 వేల నగదు, మెడల్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బడుల్లో అత్యంత ప్రతిభ కనబరచిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన పిల్లలందరికీ ఈరోజు మండలాల వారీగా విద్యా శాఖా వారి ఆద్వర్యం లో షైనింగ్ స్టార్స్ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ బడులలో పిల్లలు చదువుకొని అక్కడున్నటువంటి సదుపాయాలను వాడుకొని మంచి మార్కులు సాధించి అవార్డులు తీసుకోవడం అందరికీ ఆదర్శంగా ఉంటుందని తెలిపారు. తద్వారా రాబోయే విద్యా సంవత్సరాలలో అందరు విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధిలోకి రావాలని తెలిపారు. విద్యార్థులందరూ హార్డ్ వర్క్ నుండి స్మార్ట్ వర్క్ మీద దృష్టి పెట్టాలని అన్నారు. భోదనలో నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ అని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని , చదువు అనేది విద్యార్థులకు భారం కాకూడదని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను ఎటువంటి ఒత్తిడికి గురి చేయకుండా ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల ఆశయం అనేది దీర్ఘకాలిక లక్ష్యంగా ఉండాలన్నారు. విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో తాము అనుకున్న ఆశయం వైపు అడుగులు వేయాలన్నారు. విద్యార్థులు టెక్నాలజీ అందిపుచ్చుకుని నైపుణ్యాభివృద్ధిగా దిశగా అడుగులు వేయాలన్నారు. సోషల్ మీడియా వలన చెడుతో పాటు మంచి కూడా ఉంటుందని అవసరానికి అనుగుణంగా సోషల్ మీడియాను మంచికి, విజ్ఞాన్నాన్ని పెంపొందించుకునేందుకు వాడుకోవాలని అన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువవుతున్న తరుణంలో సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపున్యాభివృద్ధిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉద్యోగ అవకాశాలు రావడానికి సులభం అవుతుందని తెలిపారు. ఏకాగ్రతతో విద్యార్థులు 24 గంటలు చదవడం కంటే రెండు మూడు గంటలు కేటాయించినా తాము అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆట పాటల పై కూడా దృష్టి పెట్టడం వలన ఏకాగ్రత పెరుగుతుందన్నారు. తిరుపతి, సత్యవేడు శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించే దిశగా షైనింగ్ అవార్డులను ఇవ్వడం శుభ పరిణామమని తెలిపారు. పేదరికం, అసమానతలు రూపు మాపాలంటే విద్య ద్వారానే సాధ్యమని ఆ దిశగా విద్యా శాఖా మంత్రి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తున్నారని తెలిపారు. యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ మాట్లాడుతూ.. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అనేక మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. పేద విద్యార్థులకు మంచి ఫలితాలు అందించాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైన కూడా ఆశక్తి చూపించి మంచి భవిష్యత్తు అందిపుచ్చుకోవాలన్నారు. నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను తీసుకుని వస్తున్నదని తెలిపారు. పేదరికం వలన చదువు దూరం కాకూడని ఉద్దేశ్యంతో విద్యార్థులకు అవార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ మాట్లాడుతూ.. విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విద్య లేని వాడు వింత పశువు అనే సామెతను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని అన్నారు. అక్షరాస్యతను పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వస్తుందని ఆదిశగా ఈ రోజు పిల్లలను ఇంకా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో షైనింగ్ అవార్డులను విద్యార్థులకు అందజేయడం జరిగిందని తెలిపారు. తల్లి తరువాత రెండవ స్థానం గురువుదని విద్యార్థి లోని ఆశయాలను వెలికి తీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ... ప్రతిభ కనబరచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందించడం చాలా సంతోషంగా ఉందని ఇంకా ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం 2024-25 విద్యాసంవత్సరంలో జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించిన 207 మంది 10 వ తరగతి, 40 మంది ఇంటర్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ తో పాటు రూ.20 వేల నగదు మెడల్స్ ను ఇన్చార్జి మంత్రి కలెక్టర్, ఎంఎల్ఏ తదితరులతో కలిసి అందచేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. కె.వి.ఎన్ కుమార్, సర్వ శిక్ష అభియాన్ సి.ఎం.ఓ. సురేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటుపై శిక్షణ కార్యక్రమం ప్రారంభం




**అనంతపురము, పెన్ పవర్ జూన్ 9 :** మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక్ సంక్షేమ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాయలసీమ జిల్లాల జోనల్ స్థాయి స్పర్శ్ కామన్ సెంటర్స్ ఏర్పాటు పై నిర్వహిస్తున్న 4 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నాడు ఆర్ డీ టీ ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్లో ఉమ్మడి జిల్లాల సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడ నుండి రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట్ రెడ్డి వర్చ్యువల్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ మాజీ సైనికులు, సైనిక వితంతువులు, అమర జవాన్ ల కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యలు, పేర్ల సవరణలు తదితర అంశాల సత్వర పరిష్కారం కోసం కేంద్రీయ సైనిక్ బోర్డు ఏర్పాటు చేసిన స్పర్శ్ వెబ్ అప్ నిర్వహణపై రాష్ట్రంలో ప్రతి జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి కార్యాలయాల్లో కేంద్రీయ సైనిక్ బోర్డు, రాష్ట్ర సైనిక్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని దశల వారిగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యకరామాన్ని రాయల సీమ జిల్లాల జోన్ నుండి మొదలుపెట్టి , ట్రైనింగ్ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అనంతపురము జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ను డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి అభినందించారు. స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వహణకోసం రాయలసీమ జిల్లాలలో ఒక్కో జిల్లా నుండి ఇద్దరు చొప్పున మాజీ సైనికులను ఎంపిక చేసి 4 రోజుల పాటు రెసిడెన్షియల్ ట్రైనింగ్ ను ఆర్ డీ టీ ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ కోరారు. డైరెక్టరు కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ కెప్టెన్ డాక్టర్ సత్యప్రసాద్ వర్చ్యువల్ గా విజయవాడ నుండి పాల్గొన్నారు. శిక్షణ ప్రారంభం అనంతరం, ఉమ్మడి అనంతపురం జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యల పరిష్కారానికి స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులు సహానుభూతితో పని చేయాలని సూచించారు. రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి ఎంతో శ్రద్ద తీసుకుని ఏర్పాటు చేసిన స్పర్శ్ శిక్షణ కార్యక్రమంలో అన్ని అంశాలపై శ్రద్ధతో అవగాహన పొందాలని, శిక్షణ అనంతరం వారి వారి జిల్లాల్లో మాజీ సైనికులకున్న స్పర్శ్ పెన్షన్ వెబ్ యాప్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుండి వచ్చిన ట్రైనర్ రెడ్డి శ్రీనివాస వరప్రసాద్, లక్ష్మణ రావు, రాయల సీమ జిల్లాల స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వాహకులు, జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయ సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్ లాల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 175 చోట్ల ఏర్పాటు చేసిన నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్...






**చిత్తూరు పెన్ పవర్ జూన్ 9 :** రాష్ట్ర వ్యాప్తంగా 175 చోట్ల ఏర్పాటు చేసిన నియోజక వర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాలను సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ సచివాలయం మొదటి బ్లాక్ లో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ముఖ్య మంత్రి గారి వీడియో కాన్ఫరెన్స్ కు వర్చువల్ విధానం లో చిత్తూరు జిల్లా సచివాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ట్రాన్స్కో ఎస్ ఈ ఇస్మాయిల్,పి ఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి,ఐ సి డి డి ఎస్ పిడి వెంకటేశ్వరీ,డి ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుధారాణి,ఆర్ టి సి ఆర్ ఎం జగదీష్,సమగ్ర శిక్ష ఏపీసి వెంకటరమణ,జిల్లా బీసీ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు రబ్బానీ భాష, చెన్నయ్య,ఎల్ డి ఎం హరీష్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ మంత్రి మధుసూదన్ రెడ్డి,శోభారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌తకు 235 అర్జీలు




**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 9 :** సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్ఓ కె. మోహన్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనుపమ, విజయలక్ష్మి, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

**మొత్తం: 235 అర్జీలు**

రెవెన్యూ మరియు సర్వే శాఖ కు 175, పోలీసు శాఖ 15, పంచాయితీరాజ్ 3, డి ఆర్ డి ఏ 25, విద్యుత్ శాఖ 1, డిస్టిక్ రిజిస్టర్ 3, డీ ఎస్ ఓ 5, పశుసంవర్ధక శాఖ 1, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 1, డి ఎమ్ అండ్ హెచ్ ఓ 1, రూరల్ డెవలప్మెంట్ 1, డిసిసి బ్యాంక్ 1, ఇరిగేషన్ 1, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 1, రహదారులు మరియు భవనముల శాఖ 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జెసి, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, చిత్తూరు ఆర్డిఓ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ స్వర్ణ ఆంధ్ర ఏ2047 : ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ





**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 9 :** స్వర్ణ ఆంధ్రా ఏ 2047 లో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చే వర్చువల్ గా సూళ్లూరుపేట నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి ఇ కిరణ్మయి.రాష్ట్రం గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా సంక్షోభంలోకి వెళ్లిందని, రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ 6 పథకాలను ఒక్కొక్కటి అమలు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని సమస్యలు తీరిపోలేదని, రాష్ట్ర ప్రజలకు నమ్మకం భరోసా ఇచ్చామని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో విశాఖపట్నంలో రైల్వే జోన్,పోర్ట్స్ తీసుకొస్తున్నామని, రాష్ట్రంలో ఒకపక్క సంక్షేమ మరోపక్క అభివృద్ధి జరగాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 12% ఉన్న గ్రోత్ రేట్ ని మన ప్రభుత్వ హయాంలో అందరం కలిసికట్టుగా పనిచేసి 15% తీసుకురావాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్ కి పూర్తిగా నిధులు ఖర్చుపెట్టలేదని, ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ నిధులు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్రంలో ఎక్కడ నీటి కొరత ఉండకూడదని తెలియజేశారు. మంచి చేసే ప్రయత్నంలో రాష్ట్రం బాగుపడాలని తెలియజేశారు. పై కార్యక్రమంలో ఆరు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ అర్జీలకు ప్రాధాన్యత తాహిసిల్దార్ శైల కుమారి



**దొరవారి సత్రం/పెన్ పవర్/జూన్ 9 :** తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలంలో ప్రభుత్వం ప్రజలు సమస్యల కోసం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( గ్రీవెన్స్)లో సేకరించిన వినతలను పరిశీలించి దశలవారీగా పరిష్కారం చేస్తామని తహసీల్దార్ శైల కుమారి అన్నారు సోమవారం మండల తాహసిల్దార్ కార్యాలయంలో సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు రెవెన్యూ సంబంధం సమస్యలో సమస్యాత్మకం కానీ వాటిని పరిష్కరించడం జరుగుతుందని గ్రీవెన్స్ అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 02 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఏ సమస్య పైన అయినా ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు అన్ని శాఖ అధికారులు హాజరు కావలసి ఉండగా కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులు మాత్రమే హాజరవుతున్నారు అధికారులు మాత్రం సమయాన్ని పాటించడం లేదు ఒకొక్కరు హాజరువడం జరుగుతుంది అధికారులు గ్రీవెన్స్ కి హాజరు కాకపోతే ప్రజలకు ఏమీ న్యాయము జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవర్ధన్ అంగన్వాడి సూపర్వైజర్ , అగ్రికల్చర్ హౌసింగ్ ఏవో , ఇరిగేషన్, వెలుగు ఉపాధిహామీ తదితరులు పాల్గొన్నారు.

## సినిమాటోగ్రాఫర్ వీధి బాలల ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి : చైర్మన్ వెంకట శివారెడ్డి. సిరిపిరెడ్డి







**కడప పెన్ పవర్ జూన్ 9 :** 2008 సంవత్సరములో శివా రెడ్డి అనే సినిమాటో గ్రాఫర్ వీధి పిల్లల కోసం ఒక ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఈ ఆశ్రమం ఇప్పుడు ఒక నగర నివాస హాస్టల్‌గా మారింది. ఈ హాస్టల్‌లో నివసించిన అనేక మంది బాలలు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి ముందుకు వచ్చారు. సామాజిక బాధ్యతగా ప్రారంభమైన ఈ ఆశ్రమం అనాథలు, వీధి పిల్లలు, పాఠశాల వదిలిన పిల్లలకు ఆశ్రయం కల్పిస్తుంది. వారు చదువులో, పి క్రీడలలో, ఇతర నైపుణ్యాల్లో రాణించేందుకు అవసరమైన సహాయాన్ని అందిస్తోంది. ఎస్‌వి శివా రెడ్డి ఈ ఆశ్రమాన్ని సమగ్ర శిక్ష , తన వ్యక్తిగత శ్రమతో మరియు ఆశయం తో నడుపుతున్నారు.

ఇది అనేకరికి స్ఫూర్తిదాయక కథగా మారింది. వీధి పిల్లల కోసం ఆశ్రయం సినిమాటోగ్రాఫర్ శివా రెడ్డి ప్రేరణాత్మక ప్రయాణం. కడప: ఉద్యోగం కోసం అవస్థలు పడుతున్న %ూ జ% శివా రెడ్డి కి కొంతమంది ప్రభుత్వ అధికారుల మార్గనిర్దేశనం, నైతిక మద్దతు, సహాయం లభించాయి. ఈ సహాయంతో తనను తాను నిలబెట్టుకున్న శివా రెడ్డి ప్రస్తుతం సినిమాల్లో డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా పనిచేస్తున్నారు. కానీ, తన చిన్ననాటి కష్టాలను మరిచిపోని శివ, వీధి పిల్లల కోసం ఆశ్రమాన్ని స్థాపించారు. ఈ ఆశ్రమం అప్పటి కలెక్టర్ అనిల్ కుమార్ సహకారంతో నగర నివాస హాస్టల్‌గా మారింది. ఈ హాస్టల్‌లో పెరిగిన చాలామంది విద్యార్థులు కరాటే, రెజ్లింగ్, జూడో వంటి క్రీడలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి పతకాలు గెలిచారు. శివా రెడ్డి తండ్రి కేశవ్ రెడ్డి లారీ డ్రైవర్. కూతుళ్ల పెళ్లిళ్లు జరిపిన తర్వాత ఆర్థికంగా కుదేలయ్యారు. కుటుంబ పరిస్థితుల వల్ల శివారెడ్డి ఇంటర్ తర్వాత కాలేజీకి వెళ్లలేకపోయారు. అయితే ఏదయినా సాధించాలి అనే తపనతో చెన్నై వెళ్ళి కంప్యూటర్ హార్డ్‌వేర్ ట్రబుల్‌షూటింగ్ నేర్చుకున్నారు. ఇదే అతనికి అనుకోకుండా అవకాశాల బాట చూపింది. 2003లో పులివెందుల డిప్యూటీ కలెక్టర్ జోషి బాబు కంప్యూటర్ లో డేటా రికవరీ చేయాల్సిన అవసరం వచ్చింది. శివ ఆ అవకాశం పొందగా, విజయవంతంగా ఫైళ్లు రికవర్ చేసి తన ప్రతిభను చాటాడు. అప్పటి జాయింట్ కలెక్టర్ జయలక్ష్మికి సిఫార్సు చేయడం ద్వారా శివకు ఉద్యోగ అవకాశాలు తలుపులు తెరిచాయి. జోషి బాబు సూచన మేరకు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా డిగ్రీ చదివారు. కలెక్టరేట్ లో ఎన్నో సాంకేతిక సేవలు అందించిన తర్వాత, 2012లో సినిమా పరిశ్రమలో ప్రవేశించారు. 2009లో సిద్ధవటంలో వీధి పిల్లల కోసం ఆశ్రమం ప్రారంభించిన శివ, 2012లో అప్పటి కలెక్టర్ అనిల్ కుమార్ సూచన మేరకు కడపకి షిఫ్ట్ చేశారు. సహకారంతో హాస్టల్‌ను నడిపిస్తూ, సిబ్బందికి సహకారంతో పాటు తన ఆదాయంలోనూ భాగం ఇచ్చారు. వీధి పిల్లలు, అనాథలు, ఒకరు ఒకరు లేని పిల్లలు, ఇద్దరు వుంది కుడా చదివించడానికి ఇబ్బంది పడే వారిని ఆశ్రమంలో చేరేలా చూస్తున్నారు. ప్రతిభా అభివృద్ధికి వేదిక: నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయ. 2021 డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన కరాటే ఛాంపియన్‌షిప్‌లో నలుగురు విద్యార్థులు బంగారు పతకాలు గెలిచారు. బైరేష్, అరుణ్ కుమార్ ఢిల్లీలో జిట్ కున్ డో పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచారు. కడపకు చెందిన సంగరాజు శివసాయి అనే విద్యార్థి అండర్-16 హాకీ జట్టుకు ఎంపికయ్యాడు.2023 వివిధ కాటజరీ లలో నలుగురు జాతీయ క్రీడలకు సెలెక్ట్ అయ్యి ప్రతిభ చూపారు. 2025 లో రెజ్లింగ్ లో నేషనల్ కి సెలెక్ట్ అయ్యి ప్రతిభ కనబరిచారు. ఈ కథ యువతకు, సమాజ సేవలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుంది.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం- ఈ.ఈ. వి.చంద్ర శేఖర్ రావ్



**తిరుపతి/పెన్ పవర్/జూన్:09 :** తిరుపతి పరిధిలోనీ కొర్లగుంట సెక్షన్ లో గల 33/ 11 కె.వి రవీంద్ర నగర్ సబ్ స్టేషన్ నందు 11 కె.వి ఆకారం పల్లి, మరియు రూరల్స్ మంగళం లో గల ఫీడర్లు విద్యుత్ లోడ్ ను డైవర్ట్ చేయడం మరియు. మరమ్మతులు కోరకు తేది 10.06.2025 మంగళవారం నాడు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును అని ఏపి. ఎస్పీ.డి.సీ.ఎల్ ఆపరేషన్ టౌన్ డివిజన్ విద్యుత్ ఈ.ఈ. విన్నకోటి చంద్ర శేఖర్ రావ్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున సంజయ్ గాంధీ కాలని, కోర్లగుంట, ఎర్రమిట్ట, రూరల్స్ మంగళం నందు శెట్టిపల్లి తదితరు పరిసర ప్రాంతాల వినియోగ దారులందరు విద్యుత్ సరఫరాలో నీ అంత రాయన్నీగమనించి సహకరించవాలసి నీదిగా కోరడమైనది అని ఆయన తెలిపారు.

## జనసైనికునికి నాయకుల పరామర్శ



**పలమనేరు జూన్ 9,(పెన్ పవర్) :** గంగవరం మండలములో పత్తికొండ గ్రామానికి చెందిన జనసైనికుడు భానుప్రకాష్ రోడ్డు ప్రమాదానికి గురై పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను జనసేనపార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి పూల చైతన్య పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను భాను ప్రకాష్ కుటుంబ సభ్యులతో మాట్లాడి, తెలుసుకొని మెరుగైన చికిత్స అందించవలసిందిగా వైద్యులను కోరామన్నారు. భానుప్రకాష్ కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగవరం

## విజన్ - 2047లో భాగంగా అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి చర్యలు

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





అనంతపురం, పెన్ పవర్ జూన్ 09 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వర్ణాంధ్ర విజన్ - 2047లో భాగంగా డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ మరియు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్స్ లను ప్రారంభించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, సిపిఓ అశోక్ కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ - 2047పై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయిలో ఒక రకమైన ప్రాధాన్యతలు ఉంటాయని, జిల్లాకు ఒక రకమైన ప్రాధాన్యతలు ఉంటాయని, నియోజకవర్గ స్థాయిలో ఒక రకమైన ప్రాధాన్యతలు ఉంటాయని, గ్రామాలకు ఒక రకమైన ప్రాధాన్యతలు ఉంటాయని, నాలుగు రకాల ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక రూపొందించుకుని పని చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ - 2047 యాక్షన్ ప్రణాళిక చాలా బాగుందన్నారు. విజన్ - 2047లో భాగంగా ప్రాధాన్యత ప్రకారం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలోని ఆయా నియోజకవర్గాలకు ఏ అంశాలు ప్రాధాన్యత ఉన్నాయో వివరించారు. జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి పరిశ్రమల అభివృద్ధి, మైనింగ్, వ్యవసాయం, ఉద్యాన రంగాలు ప్రాధాన్యతగా ఉన్నాయన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి సంబంధించి హార్టికల్చర్, రెన్యువబుల్ ఎనర్జీ రంగాలు, ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి ఇరిగేషన్, హార్టికల్చర్, రెన్యువబుల్ ఎనర్జీ, అభివృద్ధి రంగాలు ప్రాధాన్యతగా ఉన్నాయని తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గానికి సంబంధించి రైల్వే ఇన్ఫ్రాస్ట్రక్చర్, టూరిజం, అర్బన్ డెవలప్మెంట్, అగ్రికల్చర్ రంగాలు ప్రాధాన్యమైనవన్నారు. తాడిపత్రి నియోజకవర్గానికి సంబంధించి పరిశ్రమలు, హార్టికల్చర్, టూరిజం రంగాలు ప్రాధాన్యత కలిగి ఉన్నాయన్నారు. సింగనమల నియోజకవర్గానికి సంబంధించి హార్టికల్చర్, రియల్ ఎస్టేట్, రెన్యువబుల్ ఎనర్జీ రంగాలు ప్రాధాన్యతగా ఉన్నాయని, అనంతపురం నియోజకవర్గానికి సంబంధించి విద్య, వైద్య ఆరోగ్యం, రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి పరిశ్రమలు, రియల్ ఎస్టేట్, ఉద్యాన రంగాలు ప్రాధాన్యత ఉన్నాయని వివరించారు. జిల్లాలో నాలెడ్జ్ కోసం సెంట్రల్ యూనివర్సిటీ, ఎస్కే యూనివర్సిటీలు ఉన్నాయని, ఇందులో బాగా పని చేసే ప్రొఫెసర్లను తీసుకోవడం జరిగిందన్నారు. ఆయా రంగాలపై త్వరలోనే పూర్తిస్థాయిలో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని, స్థానిక శాసనసభ్యులు కూడా ఇందులో ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. జిల్లాలో కొద్దిరోజుల కిందట గుత్తి వద్ద రెన్యూ విండ్ ఎనర్జీ (జెఎఎంబి) ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్.హెచ్544డి అనంతపురం - శింగనమల - తాడిపత్రి మీదుగా వెళుతోందని, కళ్యాణదుర్గం, తాడిపత్రి ప్రాంతాలలో రెన్యువబుల్ ఎనర్జీలు గ్రౌండ్ అవుతూ వస్తున్నాయన్నారు. మైక్రో ఇరిగేషన్ కి సంబంధించి ఈ ఏడాది దేశంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉందని, స్కోచ్ అవార్డ్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. విజన్ - 2047 కింద అభివృద్ధి కోసం సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఎల్.డి.ఎం శ్రీనివాస యాదవ్, డ్వామా పిడి సలీం భాష, డిఎంహెచ్ఓ డా.ఈబీ.దేవి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాక్షిపై దాడి మీడియా గొంతునొక్కే ప్రయత్నమే - ఎంపీ గురుమూర్తి



**తిరుపతి/పెన్ పవర్/జూన్ 9 :** తిరుపతి సాక్షి కార్యాలయంపై కూటమి నాయకుల దాడి చేసిన విషయాన్ని తెలుసుకున్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి హుటాహుటిన రేణిగుంట లోని సాక్షి యూనిట్ కార్యాలయానికి చేరుకున్నారు. సాక్షి సిబ్బందిని అడిగి దాడి జరిగిన తీరు గూర్చి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. సాక్షిపై దాడి మీడియా గొంతు నొక్కే ప్రయత్నమని అన్నారు. అయిదు సంవత్సరాల తమ ప్రభుత్వ హయాంలో కూటమి పార్టీలకి మద్దతు తెలిపే మీడియా వేదికగా తమ నాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డిని వారి సతీమణి వైఎస్ భారతిని అనరాని మాటలు మాట్లాడినా ఇలా ఏ రోజు కూడా భౌతిక దాడులకు పాల్పడిన సందర్భాలు లేవని ఎంపీ అన్నారు. రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతి భద్రతలకు ఇదో ఉదాహరణగా అభివర్ణించారు. ఒక పత్రికలో వచ్చిన వార్తను ఊటంకిస్తూ విశ్లేషకుడు మాట్లాడిన మాటలను సాకుగా చూపుతూ, చర్చలో పాల్గొన్న ప్రముఖ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు క్షమాపణ తెలిపినా కూడా ఇలా సాక్షి సంస్థలపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని సూచించారు. రెడ్ బుక్ రాజ్యాంగం ఇప్పుడు జర్నలిస్ట్‌ల వరకు వచ్చిందని భవిష్యత్ లో ఎలాంటి పరిణామాలకి దారి తీస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని డైవర్షన్ పాలిటిక్స్ అన్ని రోజులు చెల్లవని కూటమి ప్రభుత్వానికి కూకటి వేళ్ళతో పెకలించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు.

## క్రమ కట్టడాలను తొలగించాలి: సిపిఐ నేతలు





**ధర్మవరం, పెన్ పవర్/జూన్:09 :** ధర్మవరం పట్టణంలో 650-2,సర్వే నెంబర్‌లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు అన్యాయం జరిగింది. అర్హులైన కార్మికులకు పట్టాలు ఇవ్వకుండా అనర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చి అర్హులైన కార్మికుల్ని రోడ్డున పడేశారు.గత మూడు నెలలుగా ధర్మవరం పట్టణంలో 650-2,సర్వే నెంబర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరడం జరిగింది. ర్యాలీలు ధర్నాలు అనేక ఉద్యమాలు చేసిన ఫలిత మే ఈరోజు రెవెన్యూ అధికారులు స్పందించి కార్మికుల దగ్గరకు వచ్చి మీ న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని, 650-2 సర్వే నెంబర్ లో అనర్హులైన వారి పట్టాలను రద్దుచేసి ఎవరైతే నిజమైన కార్మికులు ఉన్నారో వారికి వెంటనే పట్టాలు మంజూరు చేస్తామని మొత్తం 76 పట్టాలను ధర్మవరం ఆర్డీవో గారు రద్దు చేశారు.కావున మీరు దయచేసి అక్కడ నిర్మించిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించి,అన్యాక్రాంతం చేసిన వారిపై 420 కేసులు నమోదు చెయ్యాలని, అలాగే కార్మికుల కి ఇళ్ల పట్టాలిచ్చి వారికి న్యాయం జరిగే విదంగా చర్యలు తీసుకోవాలని, ధర్మవరం తాసిల్దార్ నటరాజ్ గారికి, మరియు ధర్మవరం ఆర్డీవో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో%ూ్రూ% చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, నంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామసుబ్బయ్య,రామకృష్ణ, సురేంద్ర, నాగేంద్ర, చిన్న, పీరా, జనార్ధన్, మహిళా సమైక్య లీడర్స్ లింగమ్మ,ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.


## సాగు చేసే రైతులకే వేరుశెనగ విత్తనాలు ఇవ్వాలి

### కుప్పంలో కొనసాగుతున్న వేరుశనగ విత్తన కొరత



**కుప్పం/పెన్ పవర్/జూన్ 09 :** కుప్పం నియోజకవర్గంలో సాగు చేసే రైతులకే వేరుశనగ విత్తనాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతులందరూ వేరుశనగ విత్తనాల కోసం క్యూ కడుతున్నారు. పాస్ బుక్కులు చూపించి ఒక్క రైతు వేరుశనగ విత్తనాలను పొందుతున్నారు. దీంతో రైతులకు అందరికీ అవసరమైన వేరుశనగ విత్తనాలు లభించే పరిస్థితులు కానరావడం లేదు. ప్రత్యేకించి కుప్పం మండలంలో 2019 వ సంవత్సరంలో 2,212 హెక్టార్లు, 2020లో 2,876 హెక్టర్లు, 2021లో 3,034 హెక్టర్లు, 2022లో 1,480 హెక్టార్లు, 2023లో 799 హెక్టార్లు, 2024లో 882 హెక్టార్లలో రైతులు వేరుశనగ సాగు చేశారు. ఈసారి మండలానికి 849 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు మాత్రమే వచ్చాయి. ఒక బస్తా 2,790 రూపాయలు అయితే సబ్సిడీ కింద 1, 116 రూపాయలు పోను1, 674 రూపాయలు చెల్లించి రైతులు వేరుశనగ విత్తనాలను పొందుతున్నారు. ఈసారి వేరుశనగ సాగుకు రైతులు అందరూ ఉత్సాహం చూపుతున్నట్టు తెలియ వస్తోంది. దీంతో వేరుశనగ విత్తనాలు సరిపోవటం లేదని వినవస్తోంది. వ్యవసాయం చేయని రైతులు, ఏళ్ల తరబడి భూములను బీడుగా ఉంచుకున్న వారు సైతం వేరుశనగ విత్తనాలను తీసుకుని వెళుతున్నారని రైతులే చర్చించుకుంటున్నరు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కుప్పం నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్నందున నియోజకవర్గంలో రైతులందరికీ సరిపోయే వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు. అలాగే అధికారుల వద్ద ఉన్న రికార్డుల ప్రకారం వేరుశనగ సాగు చేస్తున్న రైతులు ఎవరో గుర్తించి వారికి వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలని కూడా రైతులు కోరుతున్నారు.

## ముత్యపు పందిరి వాహనంపై శ్రీ వేణుగోపాలస్వామి అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు



**తిరుపతి పెన్ పవర్ జూన్ 9 :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి వేణుగోపాలస్వామి స్వామి అలంకారంలో స్వామివారు సింహ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5 గం.లకు ఊంజల్ మండపంలోకి శ్రీవారు వేంచేపు చేశారు. అనంతరం సా. 5.30 - 6.30 గం.ల వరకు ఊంజల్ సేవ నిర్వహించారు. మంగళవారం ఉదయం 8 గం.లకు కల్పవృక్ష వాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించను న్నారు. వాహన సేవలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి జన్మదినం వేడుకలు



**శ్రీ కాళహస్తి /పెన్ పవర్ ప్రతినిధి /జూన్ 9 :** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి గారికి పుట్టినరోజు సందర్భంగ ఊరందూరు స్వగ్రామంలో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అల్లా దయవల్ల చల్లగా ఉండాలని పేద ప్రజలకు ఆదుకోవాలని కోరుకుంటూ నామ. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినావారు. రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ. పట్టణ మైనార్టీ అధ్యక్షులు. మహమ్మద్ షఫీ. మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్.ఖాదర్ బాషా.73వ బూత్ ఇంచార్జ్ లోకేష్. మీర్జా (ఫ్రూట్). ఖాదర్ వలీ. తదితరులు పాల్గొన్నారు.

## సిఎం విజనరీతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం





కర్నూలు పెన్ పవర్ జూన్ 9 : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీతోనే రాష్ట్రం అన్ని విధాలా ప్రగతి పథంలో పయనిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ యూనిట్ దార్శనికత కార్యాచరణ కార్యాలయాన్ని మంత్రి, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విజన్ అనగానే అందరికీ చంద్రబాబే గుర్తు వస్తారని, చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక 'విజన్ ఏ2020' కు శ్రీకారం చుట్టారని, దాని ఫలితంగానే హైదరాబాద్ విశ్వనగరంగా ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. ముందుచూపుతో పనిచేస్తేనే భావితరాలకు మంచి ఫలితాలు చూస్తారని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి విజన్-2047 కార్యక్రమానికి నాంది పలికారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి అభిప్రాయాలను తీసుకొని, వాటికీ విజన్ డాక్యుమెంటరీ రూపొందించి, వాటి అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. దీంతో స్పష్టమైన దిశానిర్దేశంతో ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేస్తారని, భవిష్యత్తులో వాటి ఫలితాలను చూస్తామన్నారు. ఒకొక్క నియోజకవర్గానికి 5 మంది విద్యావంతులతో సాధికార బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వీరు నియోజకవర్గ అభివృద్ధికి కార్యాచరణ అమలు కోసం పనిచేస్తారని, ఫలితంగా వీరి పనితీరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, గతంలో విజయవంతమైన విజన్-2020 తరహా, మళ్ళీ ఇప్పుడు విజన్-2047 కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాంది పలికారని, అప్పటికి దేశానికి స్వాతంత్ర్యం దశాబ్ద కాలం పూర్తి అవుతుందన్నారు. అప్పటికి రాష్ట్రం, ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో, సమగ్ర ఆలోచనలతో, దార్శనికతతో స్వర్ణాంధ్ర - 2047 అమలు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర యూనిట్‌లుగా విభజించి, ప్రత్యేక సాధికార బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. సాధికార బృందాలకు ఒక కార్యాలయం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో అన్ని వసతులతో శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, కార్పొరేటర్ కురుబ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టు లో మీడియాపై ప్రభాకర్ రావు అనుచరుల దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావు బౌన్సర్లు శంషాబాద్ ఎయిర్పోర్టులో మీడియాపై దాడికి పాల్పడ్డారు. ప్రభాకర్ రావు ఎయిర్పోర్ట్ నుండి బయటికి వచ్చే సమయంలో 50 మంది తన అనుచరులు వచ్చారు. 15 మంది బౌన్సర్లను పెట్టుకొని మీడియా వారిపై దాడికి పాల్పడ్డారు. ఇమిగ్రేషన్ కార్యాలయంలోనే మూడు గంటలపాటు ప్రభాకర్ రావు వివరాలు అధికారులు తీసుకున్నారు. ఎయిర్ పోర్ట్ నుండి బయటికి వచ్చే సమయంలో ప్రభాకర్ రావును మాట్లాడించే ప్రయత్నం మీడియా చేసింది. అదే సమయంలో ప్రభాకర్ రావు వెంట ఉన్న బౌన్సర్లు మీడియా ప్రతినిధులను నెట్టివేసి దాడికి పాల్పడ్డారు..

# గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని, వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్ హిస్టారికల్ ఎపిక్ NBK111 అనౌన్స్‌మెంట్

**హైదరాబాద్ పెన్ పవర్:** గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వరుస బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్నారు. ఆయన పుట్టినరోజు (జూన్ 10) పురస్కరించుకొని బాలకృష్ణ 111వ చిత్రం అధికారికంగా ప్రకటించారు. %చీదీఖ%111 చిత్రానికి బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తారు. భారీ బ్లాక్ బస్టర్ హిట్ వీరసింహారెడ్డి తర్వాత ఇది వారి సెకెండ్ కొలాబరేషన్. ప్రస్తుతం 'పెద్ది' వంటి పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్న వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో ఈ కొత్త ప్రాజెక్ట్‌ను మ్యాసీవ్ స్కేల్ లో నిర్మించనున్నారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ఉగ్ర సింహం ఫెరోషియస్ ఇమేజ్ వుంది. దాని ముఖంలో సగం లోహ కవచం, మిగిలిన సగం వైల్డ్ గా కనిపిస్తోంది. ఈ అద్భుతమైన ఇమేజ్ బాలకృష్ణ ఈ చిత్రంలో పోషించబోయే ఇంటెన్స్ పవర్ ఫుల్ క్యారెక్టర్ ని ప్రజెంట్ చేస్తోంది. మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లతో అదరగొట్టే దర్శకుడు గోపీచంద్ మలినేని తొలిసారిగా హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ లోకి అడుగుపెట్టనున్నారు. బాలకృష్ణ కోసం ఆయన ఇంతకు ముందు చూడని అవతార్‌ను రూపొందిస్తున్నారు. ఇది గ్రాండియర్, హిస్టరీ, హై-ఆక్టేన్ యాక్షన్‌ను బ్లెండ్ చేసే ఒక ఎపిక్ స్టొరీ. పవర్ ఫుల్ అండ్ యూనిక్ గా వుండబోతున్న ఈ స్క్రిప్ట్ ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మిగిలిన తారాగణం, సాంకేతిక సిబ్బందిని మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.

తారాగణం: నందమూరి బాలకృష్ణ

# చైనాలో అందగాళ్లకు డిమాండ్ కౌగలించుకుటంటే ఐదు నిమషాలకు రూ. 600

**హైదరాబాద్ పెన్ పవర్:** చైనాలో కొంత మంది యవతులు ఇప్పుడు ఆప్యాయంగా హగ్ చేసుకున్న వారికి డబ్బులు చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి, భావోద్వేగాలను కంట్రోల్చేసుకోవడానికి మృదువైన స్వభావం ఉన్న పురుషులు నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం రూ. 600 చెల్లిస్తున్నారు. మృదువైన స్వభావం ఉన్న పురుషులను మాన్ మమ్స్ అని పిలుస్తున్నారు. చైనాలో యువతులు "మాన్ మమ్స్" అని పిలిచే పురుషుల నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం సుమారు 50 యువాన్ లు చెల్లించడానికి సిద్ధపడుతున్నరు. యాభై యువాన్లు మన దేశంలో ఆరు వందలతో సమానం. ఈ "మాన్ మమ్స్" అనే పదం గతంలో జిమ్‌లో కసరత్తు చేసే బలిష్టమైన పురుషులకు వాడేవారు. ఇప్పుడు సౌమ్యత , ఓపిక వంటి సాంప్రదాయ స్త్రీ లక్షణాలతో బలాన్ని మిళితం చేసే పురుషులను ఉద్దేశించి ఉపయోగిస్తున్నారు. ఈ కౌగిలింతలు చాట్ యాప్‌ల ద్వారా ఏర్పాటు చేసే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా మాల్స్ లేదా సబ్‌వే స్టేషన్‌ల వంటి బహిరంగ ప్రదేశాలలో ఈ కౌగిలింతలు ఉంటాయి. ఒత్తిడితో కూడిన సమయాల్లో భావోద్వేగ ఉపశమనం అందిస్తున్నాయని చైనా మహిళల చెబుతున్నారు. ఒత్తిడితో ఉన్న ఒక విద్యార్థిని తన థీసిస్ ఒత్తిడిని తట్టుకోవడానికి ఫిట్‌గా ఉన్న "మాన్ మమ్" నుండి కౌగిలింత కోసం చెల్లించాలని ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసింది. "సెకండరీ స్కూల్‌లో ఒకసారి కౌగిలించుకున్నప్పుడు సురక్షితంగా భావించాను. మనం సబ్‌వే స్టేషన్‌లో ఐదు నిమిషాలు కౌగిలించుకోవచ్చు." అని పోస్ట్ చేసింది. పోస్ట్ వైరల్ అయింది. అప్పటి నుంచి ఈ ట్రెండ్ ప్రారంభమయింది. . మహిళలు మర్యాద, ఓపిక, శారీరక రూపం, ఆకర్షణ ఆధారంగా "మాన్ మమ్స్"ను ఎంచుకుంటారు, సాధారణంగా ప్రైవేట్ చాట్‌ల ద్వారా మాట్లాడిన తర్వాత భేటీ అవుతారు. ఈ ట్రెండ్ ప్రధానంగా చైనా ప్రధాన నగరాల్లో కనిపిస్తోంది. కొందరు ఎత్తు, అథ్లెటిక్ శరీరం కలిగిన మహిళలను కూడా ఈ సేవల కోసం పరిగణనలోకి తీసుకుంటారని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తెలిపింది. ఎలాంటి అసభ్యత లేకుండా.. కేవలం ఆప్యాయంగా,ప్రేమగా కౌగలించుకోవాలనుకునేవారికే.. ఈ సర్వీస్ సంతృప్తికరంగా ఉంటుందని చెబుతున్నారు.

# రైతులకు 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం!

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు. రైతులకు అందించే ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు బలమైన ఆర్థిక సహాయంగా మారిందని, ఇప్పటివరకు 465 లక్షల దరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. వీటి పరిమితి రూ.5.7 లక్షల కోట్లకు చేరుకుందని ఆమె అన్నారు. క్రెడిట్ కార్డుల ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయి. కెసిసి ద్వారా, వ్యవసాయ కార్యకలాపాలకు వారి ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ రూపంలో రూ.5 లక్షల వరకు సహాయం చేస్తుంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ముఖ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంలో, పంట ఉత్పత్తికి సంబంధించిన నగదు అవసరాలను తీర్చడంలో కెసిసి పథకం రైతులకు గొప్ప సౌలభ్యాన్ని అందించిందని ఆమె అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయని ఆమె అన్నారు.రైతు సకాలంలో చెల్లిస్తే, రూ.3 లక్షల వరకు రుణంపై 4 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. దీనితో పాటు, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించినందుకు 3 శాతం అదనపు సత్వర చెల్లింపు ప్రోత్సాహకం కూడా అందిస్తుంది. దీని కారణంగా రైతులు ప్రతి లక్ష రూపాయలపై ప్రతి సంవత్సరం దాదాపు రూ.9,000 వడ్డీని ఆదా చేయవచ్చు.ఇదిలా ఉండగా, ప్రభుత్వం ఇప్పుడు ఈ సబ్సిడీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. దీని వలన రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులు, పాడి రైతులకు కూడా ప్రయోజనం చేకూరింది. ఇప్పటివరకు 7.7 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు కేంద్రం తెలిపింది.2013లో వ్యవసాయ బడ్జెట్ కేవలం రూ.21,500 కోట్లు మాత్రమేనని, 2024 నాటికి దానిని రూ.1.22 లక్షల కోట్లకు పెంచామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

## ఏళ్ల వయస్సులో ఒక్కటైన జంట

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇదో వింత ప్రేమ కహానీ.. 70 ఏళ్లుగా సహజీవనం చేస్తున్న జంటకు ఎట్టకేలకు ఊరంతా కలిసి పెళ్లి చేశారు. ఘనంగా ఊరేగింపు, బరాత్ జరిపి 90 ఏళ్ల వధువుకు 95 ఏళ్ల వరుడికి పెళ్లి తంతు నిర్వహించారు. ఈ విచిత్ర ఘటన రాజస్థాన్‌లోని దుంగార్పూర్ జిల్లా గలందర్ గ్రామంలో చోటు చేసుకుంది. వీరి వివాహ వేడుకల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకెళ్తే..రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్ జిల్లా గలందర్ అనే గిరిజన గ్రామంలో గత 70 ఏళ్లుగా సహజీవనం చేస్తున్న వృద్ధ దంపతులకు ఎట్టకేలకు ఇప్పుడు పెళ్లి జరిగింది. వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, మనవలు ఉన్నారు. వీరందరి సమక్షంలో జీవాలి దేవి (90) మెడలో రమాభాయ్ అంగారి (95) మూడు ముళ్లు వేసి ముసిముసిగా నవ్వుతూ సిగ్గులొలకబోశారు. అధికారికంగా వివాహం జరగనప్పటికీ ఈ జంట ఆరుగురు సంతానంకి జన్మ ఇచ్చారు. ఇందులో నలుగురు ప్రభుత్వ ఉద్యోగాలు కూడా చేస్తున్నారు. వృద్ధ జంట పెద్ద కుమారుడికి 60 ఏళ్లు. వీరి పిల్లలకు కూడా వివాహాలు జరిగి కుటుంబాలుగా ఏర్పడ్డారు. దాదాపు జీవిత చరమాంకంలో ఏడు దశాబ్ధాల అనంతరం పెళ్లిముచ్చట తీర్చుకోవాలని ఆశపడిన ఈ జంట తమ కుమారులకు విషయం చెప్పారు.గ్రామపెద్దలు, కుటుంబసభ్యులు అందరూ కలిసి జూన్ 1న హల్దీ వేడుకతో పెళ్లి సంబరాలు మొదలు పెట్టి జూన్ 4వ తేదీన ఇద్దరికీ పెళ్లి చేసి డీజే పాటలు, నృత్యాలతో ఊరంతా ఊరేగించారు.

# బాధ్యతలు తీసుకున్న 24 గంటల్లోనే రాజీనామా

**హైదరాబాద్ పెన్ పవర్:**

భారీ చిత్రాలకు కూడా పర్సంటేజ్ అనే విధానాన్ని తీసుకురావాలని ఎగ్జిబిటర్లు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీనికి నిర్మాతలు ఒప్పుకోవడం లేదు. ఈ పద్ధతిని గనక అమలు చేస్తే తాము తీవ్రంగా నష్టపోతామని వారు వాపోతున్నారు. ఈ వివాదం వల్ల సునీల్ నా రంగ్ తన పదవికి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన 24 గంటల్లోనే నారంగ్ ఈ నిర్ణయం తీసుకోవడం నిజంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. " నాకు సంబంధం లేకపోయినా సింగిల్ థియేటర్స్ వివాదంలోకి నన్ను లాగుతున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని" సునీల్ తన అంతరంగికుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇటీవల బంద్ వార్తలు వచ్చిన నేపథ్యంలో.. దాని వెనుక ఆ నలుగురు ఉన్నారంటూ జరిగిన ప్రచారం కూడా సునీల్ ను కలతకు గురి చేసినట్టు తెలుస్తోంది. ఆ నలుగురిలో సునీల్ కూడా ఉన్నారని ప్రచారం జరిగింది. అది ఆయనను తీవ్రంగా బాధపెట్టిందని సమాచారం.. ఆ వ్యాఖ్యలపై దిల్ రాజు, అరవింద్ లాంటి వాళ్లు రోజుల వ్యవధిలో విలేకరుల ముందుకు వచ్చి తమ వాణి వినిపించినప్పటికీ.. సునీల్ మాత్రం సైలెంట్ అయ్యారు.. ఇక ఇటీవల చాంబర్ ఆఫ్ కామర్స్ కొత్త కార్యవర్గం విలేకరుల సమావేశం నిర్వహించింది. అందులో శ్రీధర్ అనే వ్యక్తి చేసిన వ్యాఖ్యలు సునీల్ ను తీవ్రంగా వేదనకు గురిచేసాయి.. పెద్ద హీరోలను లక్ష్యంగా చేసుకొని శ్రీధర్ ఆరోపణలు చేశారు. శ్రీధర్ చేసిన వ్యాఖ్యల వెనుక సునీల్ ఉన్నారని ప్రచారం జరిగింది. ఆ ప్రచారం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో ఏకంగా ఆయన రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీకి తెలియజేశారు.సునీల్ రాజీనామాకు కారణమైన వివాదం ఏపీలో మొదలైంది. జూన్ 1 నుంచి థియేటర్లను మూసివేస్తామని వార్తలు వచ్చాయి. చిన్న సినిమాలు తక్కువ కాదని.. పెద్ద సినిమాల మాదిరిగానే పర్సంటేజ్ ఇవ్వాలని ఎగ్జిబిటర్స్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ వల్ల సినీ పరిశ్రమ రెండు వర్గాలుగా విడిపోయింది. ఈ వివాదం నేపథ్యంలో సినిమా పరిశ్రమలో పనిచేసే పెద్దలు సమస్య పరిష్కారానికి కృషి చేయకుండా.. ఎవరికి వారుగా దూరం జరిగిపోయారు.. ఈ వివాదం ఏప్రిల్ 19న ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లాలో మొదలైంది. తూర్పుగోదావరి జిల్లాలోని అనుశ్రీ ఫిలిమ్స్ అధినేత సత్యనారాయణ ఈస్ట్ గోదావరి జిల్లాలో డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ గా కొనసాగుతున్నారు. ఒక సందర్భంలో థియేటర్లను బంద్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తొలిసారిగా వ్యాఖ్యానించారు. అది కాస్త చినికి చినిగి గాలి వానలాగా మారింది. చివరికి నైజాం దాకా విస్తరించింది.. నైజాం ఏరియాకి గుండెకాయ లాంటి హైదరాబాదులో ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లు ను ఒక వేదిక బతుకు తీసుకొచ్చి చాంబర్ ఆఫ్ కామర్స్ అనేక సందర్భాల్లో చర్చలు జరిపింది. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. ఒకానొక దశలో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్స్ మధ్య విపరీతమైన గొడవలు వచ్చాయి. దీని అందరికి కారణం పర్సంటేజ్, రెంట్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ఎగ్జిబిటర్ల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని.. దానికోసం ఒక కమిటీని నియమిస్తామని చాంబర్ ఆఫ్ కామర్స్ కీలక ప్రకటన చేసింది. మే 24 లో సమావేశం నిర్వహించి చర్చలు కూడా జరిపింది.. ఇక ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఒక లేఖ వచ్చింది. దీంతో మే 25, మే 26న అల్లు అరవింద్, దిల్ రాజు వరుసగా విలేకరుల సమావేశాలు నిర్వహించి తమ వివరణ ఇచ్చుకున్నారు.." ఆ నలుగురిలో మాకు స్థానం లేదు. అసలు అందులో మేము లేము. పవన్ కళ్యాణ్ సినిమా ఎవరు అడ్డుకుంటారు. అడ్డుకునే స్థాయి ఎవరికి ఉంది" అని వారి వ్యాఖ్యానించారు.. అయితే థియేటర్ల నిర్వహణ వ్యయం అంతకంతకు పెరగడం.. ప్రేక్షకుల సంఖ్య తగ్గిపోవడం.. ఓటిటికి వెంటనే సినిమాలు వచ్చేయడం వల్ల తమకు నష్టం జరుగుతోందని థియేటర్లో ఓనర్లు చెబుతున్నారు. అయితే థియేటర్ ఓనర్ల సమస్యలు గాలికి వెళ్ళగా.. సినిమా పరిశ్రమలోని పెద్దలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు

. ఈ సమస్యలు 40 రోజులుగా సాగుతున్న వ్యవహారంలో తెరపైకి వచ్చినప్పటికీ.. పరిష్కార మార్గం మాత్రం కాన రాలేదు.. అప్పటికి దిల్ రాజు చెప్పినట్టుగానే.. ఫలు దఫాలుగా జరిగిన చర్చలు ఎటువంటి ఫలితం లేకుండానే అర్ధాంతరంగా ముగిసిపోవడం విశేషం.. థియేటర్ లలో ప్రేక్షకులు సినిమా చూపించేలాగా పరిస్థితులు కనిపించడం.. సినిమాల బడ్జెట్ ను నియంత్రణలో ఉంచడం వంటి చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యలను పరిష్కరించడానికి సాధ్యమవుతుంది. లేకుంటే నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకునేదాకా వస్తుంది.

# రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్

**హైదరాబాద్ పెన్ పవర్:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవల ట్రాఫిక్ ఏసిపి గా నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరము ఆయన ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో రోడ్ల పైన, నగరంలోని ప్రధాన వీధుల్లో వాహనాలధాలు తమ వాహనాలను నిలిపి ట్రాఫిక్ అంతరాయంతో రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. రామగుండం ప్రాంతం నిత్యము రాజీవ్ రహదారి పైన భారీ వాహనాలు రాకపోకలు ఉంటాయని వాహనాలు రద్దీ దృష్ట్యా వాహన యజమానులు డ్రైవర్లు జాగ్రత్త వాహనాలు నడపాలని అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో మద్యం

తాగి వాహనాలు నడిపిన, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించు కోకుండా వాహనం నడితే జరిమానా విధించబడునని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, బీమా, వాహన పత్రాలు కలిగి కచ్చితంగా ఉండాలని తెలిపారు.

# ఆశను నిరాశ చేసితివా..

**హైదరాబాద్ పెన్ పవర్:**

సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అమాత్య స్థానం లభించలేదు. రాములమ్మకు మంత్రదండం సాధ్యం కాలేదు. మొత్తంగా అధిష్టానం ఎవరినైతే ఫిక్స్ చేసిందో వారికి మాత్రమే పదవులు వచ్చాయి. పదవుల మీద ఆశలు పెట్టుకున్న వారికి రిక్త హస్తాలే మిగిలాయి.కాంగ్రెస్ పార్టీలో సిఫారసు రాజకీయాలకు కొదవ ఉండదు. గ్రూపు రాజకీయాలకు అడ్డు ఉండదు. అలాంటి చోట కేబినెట్ విస్తరణలో ఆశావాహులకు కాకుండా పైరవీకారులకు పదవులు లభిస్తాయని అంచనా ఉన్నది. మీడియాకు కొన్ని పేర్లు లీక్ చేసినప్పటికీ.. వారికి పదవులు లభిస్తాయనే స్పష్టత లేదు.. వాస్తవానికి కేబినెట్ విస్తరణ జరుగుతుందని ఎప్పటి నుంచో ప్రచారం మొదలైంది. దీనిపై అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తినకు వెళ్లి వచ్చారు. పార్టీ పెద్దలను కలిశారు. కొన్నిసార్లు ఆయన ఒక్కరు మాత్రమే వెళ్లారు. ఇక అనేక సందర్భాలలో భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, మహేష్ కుమార్ గౌడ్ వంటి వారు వెళ్లారు. ఇలా అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి హస్తిన వెళ్లిన తర్వాత చివరికి.. మంత్రివర్గం విస్తరణ పై ఒక క్లారిటీ వచ్చిందిశ్రీహరి ముదిరాజ్, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవులు లభించాయి. బిసి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు మంత్రి పదవులు ఇవ్వాలని అధిష్టానం పట్టుదలతో ఉండడంతో.. సిఫారసులకు లెక్కలేకుండా పోయింది. వాస్తవానికి మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, విజయశాంతికి అవకాశం లభిస్తుందని ప్రచారం జరిగింది. ఎందుకంటే సుదర్శన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉన్నారు. రాజగోపాల్ రెడ్డికి కే సి వేణుగోపాల్ రెడ్డి నుంచి అండదండలు ఉన్నాయి. విజయశాంతికి ఏసిసి అధ్యక్షుడి ఆశీర్వాదాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నప్పటికీ కూడా ఈ ముగ్గురికి పదవులు రాకపోవడం విశేషం. వీరు ముగ్గురు కూడా మంత్రి పదవులపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. వీరు మాత్రమే కాదు అద్దంకి దయాకర్ కూడా మంత్రి అవతారని ప్రచారం జరిగింది. అద్దంకి దయాకర్ అనుచరులు సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం కూడా చేశారు. కాని చివరికి అధిష్టానం తాము అనుకున్న వారికి మాత్రమే పదవులు ఇచ్చింది. అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్

రావడంతో స్థానిక నాయకత్వం.. ఆ ముగ్గురికి మాత్రమే మంత్రి పదవులు ఇచ్చినట్టు పేర్కొంది. ఇక డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి రావడం విశేషం. ఆయన తొలిసారిగా డోర్నకల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ముఖ్యమంత్రి దగ్గర పరపతి ఎక్కువ ఉండడంతో.. చివరికి ఉపసభాపతి పోస్టును సాధించారు. తాజాగా ప్రకటించిన మంత్రి వర్గంలో కరీంనగర్ జిల్లా చెందిన ఒక నాయకుడికి పదవి లభించింది. మొత్తంగా ఉమ్మడి కరీంనగర్ నుంచి ముగ్గురు నాయకులకు మంత్రి పదవులు లభించడం విశేషం. ఇక ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బట్టి విక్రమార్క మంత్రులుగా కొనసాగుతున్నారు.. ఇప్పుడు ఈ జాబితాలోకి కరీంనగర్ జిల్లా నాయకులు కూడా చేరిపోయారు. కరీంనగర్ జిల్లా నుంచి శ్రీధర్ బాబు, ప్రభాకర్ తో పాటు లక్ష్మణ్ కు కూడా మంత్రి పదవులు లభించడంతో.. ఖమ్మం తోపాటు కరీంనగర్ కూడా ముగ్గురు మంత్రులతో కొనసాగుతోంది.

# మొదలైన బుజ్జగింపుల పర్వం



**హైదరాబాద్ పెన్ పవర్:**

మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలను పార్టీ నాయకత్వం బుజ్జగించే కార్యక్రమాన్ని చేపట్టింది. మంత్రి వర్గ విస్తరణలో పదవులు రాని వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా వారితో మాట్లాడుతున్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఇంటికి పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్రవ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ లు చేరుకున్నారు. ఈ దఫా విస్తరణలో సుదర్శన్ రెడ్డికి చోటు దక్కలేదు. సుదర్శన్ రెడ్డి ఇంటికి... దీంతో ఆయనను బుజ్జగించేందుకు సుదర్శన్ రెడ్డి ఇంటికి చేరుకుని నేతలు బుజ్జగిస్తున్నారు. విస్తరణలో తనకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని సుదర్శన్ రెడ్డి కోరుతున్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీ, నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడంతో తనకు అవకాశం కల్పించాలన్నసుదర్శన్ రెడ్డి పేరును పరిశీలనలోకి తీసుకోలేదు. రెడ్డి సామాజికవర్గానికే ఈ విస్తరణలో చోటు దక్కలేదు. దీంతో ఆయనకు నచ్చ చెప్పేందుకు అగ్రనేతలు సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లారు. తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కూడా వీరిద్దరూ భేటీ కానున్నారని తెలిసింది

**మూడు సామాజిక వర్గాలకు..**

మంత్రి వర్గ విస్తరణ జరిగింది. ముగ్గురికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ ముగ్గురి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇద్దరు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారికి, ఒక బీసీ సామాజికవర్గానికి చెందిన నేతకు మంత్రివర్గంలో చోటు దక్కింది. వీరిలో గడ్డం వివేక్ మాల సామాజికవర్గానికి చెందిన వారు కాగా, అడ్లూరి లక్ష్మణ్ మాదిగ సామాజికవర్గానికి చెందిన వారు. ఇక వెనకబడిన తరగతులకు చెందిన అడ్లూరి లక్ష్మణ్ ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కొత్త మంత్రులకు సంబంధించిన కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు. గడ్డం వివేక్ ఇంగ్లీష్ లోనూ, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

## లార్డ్స్ మైదానంలో టీమిండియా ప్రాక్టీస్...

# ఆసీస్ క్రికెటర్లకు నో ఎంట్రీ!

- డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ముందు లార్డ్స్‌లో ఆస్ట్రేలియాకు ప్రాక్టీస్ నిరాకరణ
- అదే మైదానంలో భారత జట్టుకు శిక్షణకు అనుమతి
- ఆసీస్‌ను కాదని భారత్‌కు ప్రాధాన్యత ఇచ్చారంటూ ఆరోపణలు
- తొలుత నిరాకరించినా, చివరకు ఆదివారం ఆసీస్‌కు ప్రాక్టీస్ ఛాన్స్
- లార్డ్స్‌లో గత అనుభవాలపై పాట్ కమిన్స్ వ్యాఖ్యలు
- జూన్ 11 నుంచి దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్ఠాత్మక ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ, ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ఊహించని అడ్డంకి ఎదురైంది. ఫైనల్ మ్యాచ్ జరగనున్న ప్రఖ్యాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేయడానికి ఆస్ట్రేలియా జట్టుకు అనుమతి లభించలేదు. అందుకు కారణం, అదే సమయంలో లార్డ్స్ మైదానంలో టీమిండియా ప్రాక్టీస్ చేస్తూ ఉండడమే. టీమిండియా... జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో ఐదు టెస్టుల సిరీస్ లో తలపడుతుండడం తెలిసిందే. అటు, ఆస్ట్రేలియా జట్టు జూన్ 11న దక్షిణాఫ్రికాతో డబ్ల్యూటీసీ ఫైనల్ సమరానికి సిద్ధమవుతోంది.

లార్డ్స్‌లోని ట్రైనింగ్ గ్రౌండ్ అందుబాటులో లేదని ఆస్ట్రేలియా జట్టుకు నిర్వాహకులు తెలిపారు. పాట్ కమిన్స్ నేతృత్వంలోని జట్టుకు అనుమతి ఎందుకు నిరాకరించారనే దానిపై కచ్చితమైన కారణాలు వెల్లడి కాలేదు. అయితే, ఆసక్తికరంగా, అదే సమయంలో భారత క్రికెట్ జట్టు సభ్యులు లార్డ్స్‌లోనే ప్రాక్టీస్ చేస్తుండటం గమనార్హం. ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడేందుకు వచ్చిన భారత జట్టుకు శిక్షణకు అనుమతి లభించడం, ఆస్ట్రేలియాను మాత్రం కాదనడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.

# దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌ల వేదికలు మార్పు.. కొత్త వేదికలు ప్రకటించిన బీసీసీఐ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఏడాది (2025) చివర్లో వెస్టిండీస్, దక్షిణాఫ్రికా క్రికెట్ జట్లు ఇండియాలో పర్యటించనున్నాయి. టీమిండియాతో టెస్ట్, వన్డే, టీ20 మ్యాచులు ఆడనున్నాయి. మొదటగా 2025 అక్టోబర్?లో కరేబియన్ జట్టు రెండు టెస్ట్ మ్యాచ్‌ల కోసం భారత్?కు రానుంది. ఈ సిరీస్ అక్టోబర్ 2 నుంచి గుజరాత్?లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ప్రారంభమవుతుంది. రెండవ టెస్ట్ కోల్?కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగాల్సి ఉంది. అయితే, రెండవ టెస్ట్‌ను కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ నుంచి న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియానికి మార్చింది బీసీసీఐ. అక్టోబర్ 10 నుండి 14 మధ్య ఈ రెండో టెస్ట్ ఢిల్లీ వేదికగా జరగనుంది. దీనితో పాటుగా ఇండియా, సౌతాఫ్రికా మధ్య జరగనున్న రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్ వేదికలను కూడా మార్చింది బీసీసీఐ. బీసీసీఐ షెడ్యూల్ ప్రకారం భారత్, సౌతాఫ్రికా మధ్య తొలి టెస్ట్ నవంబర్ 14 నుంచి ఢిల్లీలో జరగాల్సి ఉంది. కానీ ఈ మ్యాచ్ వేదికను బీసీసీఐ మార్చింది. ఢిల్లీ నుంచి కోల్?కతాకు తరలించింది. ప్రొటీస్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వేదికల్లో మాత్రం ఎటువంటి మార్పులు చేయలేదు బీసీసీఐ. ఇండియా , దక్షిణాఫ్రికా మధ్య జరగనున్న మూడు వన్డే మ్యాచ్‌ల వేదికలను కూడా బీసీసీఐ ఛేంజ్ చేసింది. ఈ మ్యాచ్‌లను బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియం నుంచి రాజ్‌కోట్‌లోని సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియానికి తరలించింది. వేదికలలో మార్పులకు సంబంధించిన కారణాన్ని బీసీసీఐ స్పష్టం వెల్లడించనప్పటికీ.. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. శీతాకాలంలో ఢిల్లీలో పొగమంచు ఎక్కువగా ఉంటుంది. ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుండి ఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ సమయంలో వింటర్ సీజన్ పీక్స్ లో ఉంటుంది. ఈ నేపథ్యంలోనే భారత్, సౌతాఫ్రికా మధ్య జరగాల్సిన తొలి టెస్ట్?ను ఢిల్లీ నుంచి కోల్ కతాకు మార్చినట్లు తెలుస్తోంది.

బీసీసీఐ మార్పులు చేసిన షెడ్యూల్:

ఇండియా వెస్టిండీస్ టెస్ట్ సిరీస్

మొదటి టెస్ట్ – అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 6 వరకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో

రెండవ టెస్ట్ – అక్టోబర్ 10 నుండి అక్టోబర్ 14 వరకు న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో

భారత్ VS దక్షిణాఫ్రికా

మొదటి టెస్ట్ – నవంబర్ 14 నుండి నవంబర్ 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్

2వ టెస్టు – నవంబర్ 22 నుంచి నవంబర్ 26 వరకు గౌహతిలో

మొదటి వన్డే – నవంబర్ 30 – రాంచీ

# ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్.. డబ్ల్యూటీసీలో భారీ రికార్డుపై కన్నేసిన బుమ్రా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్, భారత్ మధ్య జూన్ 20 నుంచి ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. ఈ సిరీస్‌ను ఇది వరకు పటౌడీ ట్రోఫీగా పిలవగా.. తాజాగా తెండుల్కర్–అండర్సన్ ట్రోఫీగా నామకరణం చేశారు. తొలి టెస్టు హెడింగ్లీలోని లీడ్స్ వేదికగా జరగనుంది. ఇంగ్లండ్‌లో భారత్ చివరగా 2007లో టెస్టు సిరీస్ నెగ్గింది. కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్‌తో యువ ఆటగాళ్లు జట్టులోకి వచ్చారు. వీరు ఇంగ్లండ్‌లో ఏ మేరకు రాణిస్తారో చూడాలి. బ్యాటర్లు రాణించడంతో బౌలింగ్ దళం కూడా సమష్టిగా రాణిస్తే అక్కడ భారత్ మళ్లీ సిరీస్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే, ఫిట్‌నెస్ సమస్యలు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లోనే ఆడనున్నాడు. ఈ సిరీస్‌లో బుమ్రా ఏ మూడు మ్యాచ్‌ల్లో ఆడతాడు అనే దానిపై స్పష్టత లేదు. అయితే, రానున్న సిరీస్‌లో బుమ్రా భారీ రికార్డు అందుకునే అవకాశముంది. మరో రెండుసార్లు ఐదు వికెట్ల ఘనత సాధిస్తే అద్భుత రికార్డు తన పేరిట లిఖించుకుంటాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 12 సార్లు ఐదు వికెట్ల ఘనత సాధించిన తొలి బౌలర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం రవిచంద్రన్ అశ్విన్ (11) ఒక్కడే బుమ్రా కంటే ముందున్నాడు.



కాజల్ అగర్వాల్ ఈ డ్రెస్ లో టెంపరేచర్ పెంచింది

# ‘ఢీ’ సీక్వెల్ రెడీ అవుతోందా?



మంచు విష్ణు ‘కన్నప్ప’తో పాన్ ఇండియాలో పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే విష్ణు రేంజ్ మారిపోతుంది. తదుపరి అన్ని పాన్ ఇండియా సినిమాలే చేస్తాడు. విష్ణు ఆలోచనలన్నీ అంతర్జాతీయ రేంజ్ లోనే ఉంటాయి. ‘కన్నప్ప’ సక్సెస్ అయితే ఏకంగా గ్లోబల్ రేంజ్ లోనే ప్లాన్ చేసే అవకాశం ఉంటుంది. ‘కన్నప్ప’ షూటింగ్ అంతా న్యూజిలాండ్ లోనే చేసిన సంగతి తెలిసిందే. ‘కన్నప్ప’ కథకు అక్కడ లోకేషన్లు అయితే బాగుంటుందని 80 శాతం చిత్రీకరణ అక్కడే నిర్వహించారు. అదీ కన్నప్ప రేంజ్. ఇప్పటికే ప్రచారం పనులు కూడా ప్రారంభమయ్యాయి. గుంటూరులో రోడ్ షో నిర్వహించారు. భారీ ఎత్తున ప్రేక్షకులు కనిపిస్తున్నారు. ఆ సంగతి పక్కన బెడితే విష్ణు హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో ‘ఢీ ‘సీక్వెల్ చేసే ఆలోచనలో ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.

కానీ ఆ తర్వాత మళ్లీ ఈ టాపిక్ తెరపైకి రాలేదు. సీక్వెల్ విషయంలో వైట్ల కంటే విష్ణు సీరియస్ గానే ఉన్నాడు. ఢీ సక్సెస్ అవ్వడంతో సీక్వెల్ చేస్తే బాగుటుంది? అన్నది విష్ణు ఐడియానే. ఈ నేపథ్యంలో కన్నప్ప రిలీజ్ తర్వాత డీ సీక్వెల్ ఆలోచన చేసే అవకాశం ఉందా? అంటే అవుననే అనాలి. అయితే అది ‘కన్నప్ప’ రిజల్ట్ మీద ఆధారపడి ఉండొచ్చు. ‘కన్నప్ప’ సక్సెస్ అయితే విష్ణు వెంటనే ఢీ సీక్వెల్ చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఎందుకంటే ‘ఢీ’ అనేది రీజనల్ మార్కెట్ సినిమా మాత్రమే. అది పాన్ ఇండియా కంటెంట్ కాదు. ఒకవేళ కన్నప్ప ప్రతికూల ఫలితం సాధిస్తే ఢీ సీక్వెల్ వేగంగా చేసే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం శ్రీను వైట్ల కూడా అవకాశాలు లేక ఖాళీగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఫాం లో ఉన్నంత కాలం బాగానే కొనసాగాడు. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు సరిగ్గా ఆడ లేదు.



అనసూయ భరద్వాజ్ సొగసైన లుక్ మనందరినీ ఉర్రూతలూగించింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com